శ్రీ

నలనాటకము.

ఇది

లకో-వరం, వెల్ల యెష్టేట్లజమీన్ దారగు

రాజామంత్రిప్రగడ- భుజంగ రావు

బహద్దర్ జమీం దార్

ప్రణీతము.

ఏలూరు.

దామరాజు- శివరామయ్యగారి

శ్రీమత్త్రిపురసుందరీ ముద్రాక్షరశాల॰

ముద్రించి ప్రచురింపంబడె॰

౧౮౯౮ సం॥

PREFACE.

DEAR SYMPATHYSERS AND BRETHERN!

This drama is known by the name of "*Nalanatakum*" or "*Nishadham*" in sanskrit which was translated by "*Sreenadha*" into an ordinary telugu version. Another translation of the original is also found in "*Mahabharatam.*" Ever since the death of our *Kalidasa, the gifted incornation and noble monument* of sanskrit drama, every spark of dramatic encouragement has entirely extinguished, though, no doubt, the subsequent telugu poets tolerably maintained the spirit with compilations inherited from noble thought, learning & genious. The telugu dramas of the present day remadelled on a new fashion are greatly indebted to *Rai Bahadur Mr: K. Veerasalingam, Mr: Vaddathy Subbarayudu* an author of an enthusiastic with fertile brain and some other pundits, who are the well known revisers of the extinguishing life-shark of drama. Dramas are decidedly preferable to what are called *Prabandhams* (ప్రబంధములు.) and are respected very much. The object of my present attempt (thought first) for the drama is no more than to make up for the absence of the dramas as stated above; and as I am quite a stranger to the above, I believe that some errors and short comings may be found in the same.

Readers! I anxiously appeal to your social feeling, fellow love, and readiness to correct the mistakes of any. It is earnestly hoped that this drama will cut a goo[illegible] figure in the world. My great aim for the due pub[illegible] of the same in a widecircle has compelled me to [illegible] its price tolerably to a degree inconsistant with

1st: September } 1894 Ellore. }

Raja. M. B
BAHAD

పీఠిక.

ఓపండితవర్యులారా నేనొనర్పంబూనిన చిన్నవిన్నపంబునుజ్ఞానావేశంబులగు హృన్మందిరంబులకు జేర్చ వేడుచుంటిని. వ్యాకరణ,లక్షణ,పదలాలిత్యాదికంబుల నించుకైన నెరుంగకయే బాలస్వభావజనితంబైన నామనశ్చాపల్యంబుచే బ్రోత్సాహపరుపంబడి యత్యంతదుర్లభంబైనకార్యంబునకు బూనుకొంటిని, అదియేదియన యఖండసత్వగుణసంపన్నుండగు నలునిచరిత్రం బింతదనుక నెవ్వరును గద్యపద్యాత్మకంబైన నాటకంబులిఖించియుండలేదని యోచించిసల్సారవిహీనంబులైన సమద్వాక్యంబులచే నాటకంబుగగూర్చితి. నాటకలక్షణంబునించుకయైన నెరుంగకపోయినను, సారవిహీనంబులైన బాలురభాషలు పెద్దలకుపలువిధంబులయిన యానందంబునొసంగునని యెంచిసంకోచించకనొనర్చితిని.

ఇందేవిధంబులయిన లోపంబులున్నను దయార్ద్రభావులయికాపాడి తేటమాటల పాటికి దెచ్చుటకు వేడుచున్నాడను.

ఇట్లు సజ్జనవిధేయుడు

రాజా మంత్రిప్రగడ- భుజంగరావు.

యీ నాటకమునందువచ్చు పాత్రలు.

౧. నలుడు—కథానాయకుడు
౨. నందుడు—నలునిమిత్రుడు
౩. పుష్పోద్భవుడు—నందునిస్నేహితుడు
౪ శుశ్రవసుడు—నలునిసారధి
౫. ఇంద్రుడు }
౬. ధనదుడు } దేవతులు
౭. వరుణుడు }
౮. యముడు }
౯. పుష్కరుడు—నలునిపినతమ్ముడు
౧౦. భీమరాజు—నలునిమామ
౧౧. కలి—నవగ్రహములలోనొకడు
౧౨. కిరాతుడు—దమయంతినిఅరణ్యమందు మోహించినవాడు
౧౩. వ్యాఘ్రాత్పుడు } ఋషులు
౧౪. సుపర్వకుడు }
౧౫. శుచి—బిడారుకధిపతి
౧౬. సుదేవుడు— { భీమునిచేనలదమయంతుల నన్వేషించుటకై పంపబడినబ్రాహ్మణుడు
౧౭. ఋతుపర్ణుడు—అయోధ్యదేశాధిపతి
౧౮. విశ్వావసుడు—ఋతుపర్ణునిమంత్రి
౧౯. బాహుకుడు— { నలుడుఋతుపర్ణుని కడసేవకావృత్తిజే యుతరిపెట్టుకొనినపేరు
౨౦. పర్ణాదుడు— { భీమరాజుచేనలునన్వేషించనంపబడినబ్రాహ్మణుడు
౨౧. ఇంద్రసేనుడు—నలపుత్రుడు
౨౨. మాధవుడు—భీమరాజుసేవకుడు
౨౩. దమయంతి—కథానాయకురాలు
౨౪. కుముద్వతి—దమయంతిచెలికత్తె
౨౫. సుమతి—చేదిరాజుతల్లి
౨౬. సునంద—ఆమెకూతురు
౨౭. నిపుణిక—ఆమెపరిచారిక ౨౮. కేసిని—దమయంతిదాసి

శుద్ధపత్రిక.

ఇందుగొప్పతప్పులనుమాత్రమేసవరించివ్రాయడమైనది తెలుసుకొనదగిన స్వల్పతప్పులనుశుద్ధపత్రికాధిక్యతరు జడిసివిడిచినారము.

పుట	బంతి-	తప్పు	ఒప్పు
౧	౩	సన్మాయవనాంతరాం తరవిభారమణీయుడు యీశ్వరుండు	సూర్యాయతసత్ప్రకా శవిభవాంఛితుడాద్య డితీంద్రయుండు
౧	౨	భే	భే
౬	౨	గాయి	రాతి
౬	౨౭	కొక	కు
౭	౨౪	వేము	వేగము
౧౦	౫	వచ్చి:	వచ్చి
౧౧	౭	యొంచను	యెంచను
౧౧	౧౦	యింతిచెంత	యింతినీచెంత
౧౧	౧౩	ప్రాణిని	ప్రాణము
౧౧	౨౭-౨౯	నిర్గమ	దుర్గమ
౧౨	౬	విపంచల	విపంచుల
౧౨	౧౮	నోసతుఁ	యొనర్తు
౧౨	౨౫	చున్నయది	చున్నది
౨౩	౯	మహీపతుల	మహాపతుల
౨౩	౨౨	అమారా	ఆమారా
౨౪	౯	హంసచెవినిపిన్	హంసవచించగ
౨౮	౨౭	యవారిత	నవారిత
౨౮	౨౯	నెటుబోదు	యెటుబోదు
౨౯	౪	గోల్పోయి	గోల్పోవ
౨౯	౫	వత్సా	తత్సా
౨౯	౭	జాతోద్భూత	జ్యోతోద్ధూత
౩౧	౧౫	వాసవి	వాసవ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౩౨	౨౬	స్థము	స్థలము
౪౩	౨౧	సంచు	నంచు
౪౩	౨౪	యగుబాటని	నగుబాటని
౪౮	౧౦	ద్విషంబులెన్న	ద్విషయంబులెన్న
౪౮	౧౨	మంతవ్రైన?	మంతవ్రైన;
౪౮	౧౩	గొంచు?	గొంచు;
౪౯	౧౩	సుల్వ	సురల్వ
౫౧	౯	యయ్యొ	నయ్యొ
౫౨	౭	కాలగ	కాగల
౫౬	౧౨	మూాయె	మూామె
౫౯	౭	భ్రమరంబుతోను	భ్రమరంబునేలు
౫౯	౮	సన్నవు	సన్నలు
౬౨	౬	రాత్రిక	రాత్రికి
౭౦	౨౯	విందొసగు	నందుకొను
౭౧	౧౨	దాల్చితి	దాల్చితి.
౭౧	౨౦	పుష్పహారిల్లును	వైరిసొమ్ముల
౭౪	౨౧	భీతులు	భిత్తులు
౭౭	౯	మూారవ్యో	యూారవ్యో
౮౦	౪	నంతయు	తద్దయు
౭౯	౨౯	లందుదుప్	లందుచంద్రి

నలనాటకము.

నాంది.

శ్రీయుతనిర్వికారుఁడు! నిశేషవధూనుతుఁడు! పుష్పశస్త్రసం।
ధాయకగర్వభేదనవిదారుఁడు! శూరుఁడు! సద్గుణుండు! స।
న్మాయవనాంతరాంతరవిహారమణీయుఁడు! యీశ్వరుండు! తా।
బాయక గ్రంథకర్తనిలబాలనజేసెడుగాక! సత్కృపన్॥

సూత్రధారుఁడు—(తెరవంకజూచి) కొంచెముపనిగలదు మీరొకసారిటు రండు.

పారిపార్శ్వకుఁడు—మిత్రమా! వచ్చినాఁడను.

సూత్ర—శ్రీరాజామంత్రిప్రగడ దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీందార్ గారివరపుత్రుండగు భుజంగరాయునిచే రచింపంబడిన "నలనాటకము" నరవిందోద్భవమరంద బిందువిందులగునిందిందిరాది పరివారసమేతుండౌ, మకరధ్వజసహాయసంపత్తింగొని స్త్రీపురుషాన్యోన్యవైరంబులనిర్వర్తించుటకై, కొలువుకూర్చుండియున్న యీవసంతప్రభుసన్నిధినాడవలయునని, యీసభవారిచే నాజ్ఞాపింపబడినాడను.

పారి—ఇదిసరికాదు, సుప్రసిద్ధాభ్యంతరసభామందిరంబున నూతనప్రకల్పితంబయిన నీనాటకమునాడుటయనుచితంబు.

పుష్పో—విలాసస్ఫూరితంబులగువాటింగ్రహించుటయుక్తమేతరువాత.

నందు—అయ్యంచయీయాయనచేజిక్కనదిమొదలు, మిక్కిలివెతచేజిక్కి-వేడగా, సదయహృదయుడైవిడనాడెను.

పుష్పో—ధర్మప్రభువులహృదయంబులునవనీతతుల్యంబులుగదా, పిమ్మటనేమిజరిగెను.

నందు—అయ్యంచవిశ్వసనీయమై, సర్వస్త్రీజనసౌందర్యగర్వదమయంతియగుదమయంతితో, శత్రుకాననదవానలుండగునలునిగుణోత్కర్షవర్ణించి, యాతనియందామెకనురాగముగల్పించి యాయువుసౌందర్యవిభవంబును, ఆయనయందామెకుగల ప్రేమాతిశయంబును, నాయనకువిన్నవించెను.

పుష్పో—ఏమీ? తిర్యగ్జంతువులకుగూడయింతవిశ్వాసంబుగలదా? పిమ్మటనేమిజరిగినది.

నందు—అంతటనుంచినలుండుదమయంతియందత్యంతానురాగబద్ధచిత్తుండై, నిద్రాహారరహితుండై, కడుకార్శ్యావస్థనుజెందియుండెను.

పుష్పో—అవునుసుమీ! ఆయనయాకారంబుజూడనాకును, కృశించినట్లేతోచుచున్నయది, తరువాతనేమిజరిగినది.

నందు—నేటికిమూడుదినంబులకుదమయంతీస్వయంవరంబని భూప్రదేశంబంతట సాటించిరట. అందునకై నన్నాదోడుకొనిపోవ కబురునంపెను.

పుష్పో—మిత్రమా! మంచిసంగతినితెలిపి యానందింపజేసినాడవుగదా.

నందు—అయ్యో? మనవాక్ప్రబంధమువలన నాసంగతినేమరచిపోతిని-నేటోయెదను.

(అనియిద్దరునునిష్క్రమించుచున్నారు)

ఇదివిష్కంభము.

[నలుడును, రథసహితుండై సారథియును, ప్రవేశించుచున్నారు.]

నలుడు—(తనలో) విదర్భాపురగమనోత్సాహుండనై, సారథితో గూడసిద్ధంబుగనుంటిని, ఏమీ? విదర్భాపుర శబ్దోచ్చారణంబుచేత నేయింతయానందంబు గలుగుచున్నయది. ఇంకనాయింతిని పరిణయంబైనచో నెంతయానందంబు నొందుదునోగదా! నాప్రియమిత్రుండేలరాడాయెను? త్రిలోకసుందరీవైజయంతియగు దమయంతియందు నాకుగల యనురాగంబా దైవంబెఱింగినదిగాని యొరులెఱింగినదిగాదుగదా! ఐననాయిందువదనసుందరంబు దలంచుకొని యించుకనానందించెదను.

చ॥ కలికికుచంబు, కన్నుగవ, కంఠము, కీల్జడ, నాభి, చెక్కులున్।
పలుకు మొగంబు నూరువులు పంతముతోగిరి పద్మ శంఖముల్।
దలపభుజంగిని న్నదము దర్పణముల్ శుకరాజరాజముల్।
జలజవిరోధినిన్ సమదసామజముల్ హసియించునోలినిన్॥

ఇట్టియందంబుగలయాసుందరినిబరిణయంబుగాకున్న నాడెందంబెంతకొందలంబునొందునోగదా! ఓకామదేవా! ఓనిశాకరా! ఓపవనా! మీరందఱేకీకృతంబైవచ్చినన్నేచుటకే నేమొనరించితిని?
ఓకామదేవా? ఆర్తరక్షణాధురీణుండగు శ్రీహరికుమారుండవగు నీకీనిరపరాధవిరోధంబనుచితంబుగదా! సకలోల్లాసియగు శ్రీమహాలక్ష్మికుమారుండవు. ఎంతజూచినను యిసుమంతైన లోపంబులేదుగదా! గాన నీవిరహిజనపీడనావినోదంబేలవిడువవు. అబ్బా! ఇంకను బాధించుచుంటివేమి! నీప్రజ్ఞావిశేషంబు లెవ్వరెఱుంగరనుకొంటివికాబోలును!

చ॥ విరహిజనంబునేచెడివివేకముగద్దని, హద్దుమీరి, యా।
పరమతపోగరిష్ఠునలపావనిశాంకరిభర్తపైనినీ।
వరవిరికోలలంబరపివంతలపాలయినావెఱుంగవే!।
మరిమరిమమ్ము నేచ, నవమానముగా, దమయంతిగూడినన్॥

ఓచంద్రా! సకలగుణసాంద్రా! స్వజాతీయుడననియైననుకనికరంబుంచవేమి? అల్లునిగూడి యుల్లంబుగాసిల్ల జేయుతగురా! ఇది పలుగురువిననగరా! ఏలయీపగరా! స్థానవిశేషంబెన్న శివశిరస్థాపితుండవని యెల్లరకువిశదంబెకదా! అట్టియౌన్నత్యదశా సంపన్నుం

డవగు నీకిట్టికార్యంబు లనుచితంబులుసుమీ! ఎంతటిదీనాలాపంబు లువల్కిన నీహృదయంబిసుమంతైన గరుగదేమిరా! ఏమి! రాయి గుండె.

చ॥ గురుసతియంచు నెంతో వెఱగొందక నంగజు సంగరంబునన్।
బొరలిసుఖంబుగాంచ చెడు బుద్ధిగనుంగొనినీగురుండు, హా!।
పరమశిఖండి! మూర్ఖుడ! కృపారహితుండ! వటంచుదూఱనీ।
దరయగదుర్గుణంబు, నికనైనవిడంగనుసిగ్గునెమ్మదిన్॥

ఓమందానిలా! నాయందుదయావిహీనుండవై, నా దేహంబున కమందానలుండవగుచుంటివేమి? త్రిలోకైక ప్రాణాధారుండవగుచు నాకనాధారుండవగుటకు గారణంబేమి? చాలు! చాలు! "శరణ" నివేడుచున్ననలుడనియెఱుంగవురా! శత్రుజనపరాజితుండు గానిమహారాజునీపాదంబులబడెననియైనను కనికరంబులేదేమిరా! ఇట్టిదుర్గుణసమూహంబునీకేలగల్గెనురా! హా! గ్రహించితిని. కాముకజనబాధాసామర్థ్యం బీదుర్జనసహవాసంబునం గలిగెనుకాబోలు, మీప్రజ్ఞయంతయు నెఱింగినదే.

ఉ॥ చిత్తజుడమ్ముబూనుచు నిశీసమయంబున సంచరించు, దా।
బొత్తిగదుష్కళాకృతనిబూను, నిశీథవుడర్ధమాసముల్।
హత్తిననిన్నుజూతమన, హా! జగమ్రింగెడునాదిశేషుడా।
యుత్తతజాలు, నవ్వెదరయా! దరిజేరకుమింకనిత్తరిన్॥

నందు—[ప్రవేశించుచున్నాడు.]

మిత్రమా! వచ్చినాడను.

నలు—(చేరదీసుకొని) మిత్రమా! బహుకాలదర్శనము.

గీ॥ ధరణి, రవిరాజుచేతను, తప్తమగుచు,।
జలదమునుగాంచి, తానెంతొచల్లబడెడు।
గతిని, కందర్పుచేతనుగ్రాగి, నేను।
చల్లవడితిని, నిన్గాంచి, సఖుడ! యిపుడు॥

వీలనన. విదర్భేశ్వరునకొక యనన్యసాధారణ, రూపలావణ్యసీమయగు, ననుంగుగూతురొక్కతెయుండెనని వినియుంటిమిగదా! ఆయమయందునాకుగల ప్రేమాతిశయంబును యాయించచే నామెకు నాయందుగలిగిన ప్రేమాతిశయంబును నీవెఱింగినదేకదా!

నందు—రాజా! మీయుభయుల ప్రేమాతిశయంబును లోకంబంతటవె ల్లడియేకదా, అంతకుసంతాపమేమి?

నల—త్రిలోకసుందరియగు దమయంతిస్వయంవరంబింకను మూడు రోజులుగలదట.

ఉ॥ పాటలగంధి రైకొననపారవిలాసవిమోహితాకృతిన్।
బోటిపురంబుజొచ్చుచునభోమణిబోరునగెల్వజాలునా।
సాటిమహీపతుల్ గనగసారసగంధిపరిగ్రహించి, ...।
కూటమిజేసినన్ సుఖముగూరిమినెన్నసశక్యమౌను ...॥

గాననాయింతిపరిణయార్థంబై యచటికిబోయెాచి ...ము.

నందు—దేవరపరిణయార్థంబై పోవుటకు పరమానందముగాని వేరు కాదుగదా.

నల—మిత్రమా! అట్లనుటచేబరమానందంబుగల్గుచున్నయది. ఏమి! నీవాత్సల్యము.

గీ॥ తరుణికాత్మలో మోహంబుతగిలి, నన్ను!
పరిణయంబైనతోడనే, ప్రాణసఖుడ!।
పారితోషికమిత్తు "నిపలుకువలన।
గల్గెనిదె" యంచుమదినెంచివెల్లుగాంచి॥

నందు—దేవరకాయింతియందుండు మోహాతిశయంబులజూడ నిమ సంబునిల్వ నామనంబుగోల్పకున్నయది. గానరథారోహణంబుజే యుదము.

నల—మంచిదవశ్యముగా జేయదగినదే.

[అనిరథమునెక్కుచున్నారు]

నల—సారథీ! అశ్వంబుల వేగంబుగనడుపుము.

మిత్రమా! ఏమి! యీరథవేము. ఈరథగమనవేగంబున వస్తునిశ్చ యంబేమియు గన్పించకున్నయది. గమనవేగంబున చక్రమాకుల గణియింపనైన నశక్యంబుసుమీ!

గీ॥ వస్తునిర్ణయాశక్యమైవడిగబోవ।
జక్రమాకులలెక్కించజాలమికను।
ఘడియలోనింతదూరముగడచినాము।
టంచునేర్పర్చలేమింకనించుకైన॥

సారధీ! శుశ్రువసా! ఏదియోశబ్దంబు వినవచ్చుచున్నయది. రథవే గంబునస్పష్టముగవినరాకున్నయది. ఇంచుకరథంబునిల్పుము.

[అనరథమునునిల్పుచున్నాడు]

(గగనమందు)

గీ॥ రాజ! దివిదేవతలమేము రహిజెలంగి।
ధరణికరుగంగనిప్పుడుదలచినిన్ను।
గంటిమింద్రాదులనుపేళ్ళగణనకెక్కి।
యుంటిమిప్పుడునిన్గోరికొంటిమయ్య॥

న — దేవతలారా! మహాప్రసాదము, యుష్మద్వాక్యశ్రవణాదృష్టంబున నాజన్మంబుపవిత్రమయ్యె- నేధన్యుండనైతి. మీయభిప్రాయంబానతిండు.

(గగనమందు)

గీ॥ నృపకులోత్తమ! మాయందుకృపనుబూని।
చేయవలెనయ్య, ఘటనంబుజెలిమిమీర॥

నలు — (తనలో) దమయంతపరిణయార్థంబైదూతికాభావంబువహించమనికాదుగద! జరామృత్యుభయాది రహితులై, స్వర్గస్థులగుయాయింద్రాదులేడ! మానవసంజాతురాలయిన యీదమయంతియేడ! నాయనురాగంబింతభయపెట్టుచున్నదేగాని ఆయింతినివారెంతయుగోరరు. వారుగోరినపనిని గూరిమిమీర జేయుదును.

(ప్రకాశముగా)

గీ॥ దేవవర్యులుకార్యంబుదెలుపునేడను।
ప్రణుతిజేయుచుజేయుదుప్రాణమిచ్చి॥

ఇంద్రుడు — (తెరలో) సోదరులారా! మనమిల్లుబయలుదేరుకాలంబునగనుగొన్నశకునంబులన్నియు సుశకునంబులేజుమీ! మేలయిన, నీసౌందర్యవిజితమారుండగు, రాకుమారుండు, దూతగాజన, నాయింతి మనచెంతకేలజేరదు? నిశ్చయంబుగ నయ్యింతి మనచెంతజేరును.

(ప్రకాశముగా) రాజా!

గీ॥ ధరణిదమయంతియనునొకతెధన్యురాలు।
గలదు, మాలోననొకనినిగలయుకొరకు॥

నలు—(తనలో) ఈశబ్దశ్రవణంబునజీవన్మృతుండనైతిని. పూర్వంబే ననుకొన్నట్లేజరుగుచున్నయది.

నందు—మిత్రమా! తొందరపడకు, వినుము.

నలు—(ప్రకాశముగా) దేవా! సెలవిండు.

ఇంద్రు—

తే.గీ॥ రాజ! పరియింపుమని చెప్పిరమ్ము వేగ।
శుభముగలుగుత! నీకుభూరాడ్రగణ్య॥

నలు—(తనలో) హా! దైవమా! యేమిగతి! ఆయింతినాచెంత జేరునని యెంతయోసంతసించియున్న నాగొంతుక నేటితోగోసితివా! ఇంతికనికరంబులేదాయెనా! నిరతంబునిన్నుసమ్మికనియున్ననన్ను విడనాడి, పన్నుమీరగ దేవపన్నులకాపంకజాక్షి నొప్పగింపనగునా! ఆహాహా! అట్లనుకొననేల? సద్భటసంరక్షణంబగుచున్న నా మందిరంబు జొరనశక్యంబనిపొంకెదను.

గీ॥ పణతినొకమారునాచేతబడునటంచు।
దలతు, నొకమారునాకికదకదంచు।
ఆసగల్పించిదైవంబుమోసపుచ్చి।
ముంచుచున్నాడు, క్షణములోమోహామందు॥

(ప్రకాశంబుగా)దేవా! మానవప్రవేశాశక్యంబగుతన్మందిరంబేసట్లుజొరగలను ఇదియంతయునాకశక్యంబైనపనియేగదా. దేవా! రక్షింపుడు.

ఇంద్రు—రాజా! ఏతన్మందిరంబించుకైనశ్రమన్గనక మదీయప్రభావంబునజొరగలవు. శంకింపకపొమ్ము.

నలు—(తనలో) హృదయమా! తత్తరబడకుము.

(ప్రకాశముగా) దేవా! చిత్తమట్లనేజేయుదును.

ఇంద్రు—రాజా! మాయాజ్ఞానుసారంబుగ బ్రవర్తిల్లు, నీకష్టయిశ్వర్యంబులుసంప్రాప్తించుగావుత!

నలు—చిత్తమట్లగానను గ్రహింపుడు.

(తనలో) ఆహాహా! యెట్టిదురవస్థపాలైతిని! ఆమెకొరకు యాశించిననాళ్ళయినను పట్టదాయెనుగా! పూర్వజన్మదుష్కృతార్జితంబైనవిధినన్నిట్లులజేసెనుగాబోలును!

నెచ్చెలీ! దమయంతీ! మదీయహృదయాంతరవర్తినియైన యోయువతీ! చిరకాలంబుహంసచే పరస్పరసంయోగార్థంబై సందేశంబులుగొనిగొని, యానందంబునుంగొని, తుదకుదుఃఖవారధి దేలనాయెనుగా!

ఉ॥ ఎక్కడిదేవవర్యులిట, కెక్కడవచ్చిరి, వచ్చి; నన్ననున్।
గ్రక్కునదూతగాఁగ, నెటుఁగాంచిరి, నాసుకృతంబులేమియే।
యొక్కటి, కారణంబు, నికనొయ్యరినెంతదలంచికుందుదున్।
అక్కట! ప్రాణమడ్గినను, హా! యొసగంగనుజాలకుందునే॥

ఓదురవస్థదేవతా! ఈక్షణంబుననన్నాశ్రయించుట కేమికారణంబు. ఇంతదనుకను ఫలాపేక్షాదురంధరుండైన యీనలరాజును క్షణంబులోగానలరాజుజేసితివేమి, ఏమినీమహిమ?

ఉ॥ కాయ, జనించినన్మొదలుకన్నులవెట్టుకదానిపైనిదా।
వేయువిధాలజిత్తమునవింతజనించగనోర్చుకొంటి, నే।
నీయెడపండుగా, ననుభవించగగూడనియాకటన్ గన।
న్నేయడదక్కు, నాకు, మదినెంతయువంతయుదక్కనింతకున్॥

మిత్రమా! నందుడా! ఎంతవిలపించినను, యిసుమంతైనఫలంబుగాననేమి! పలుజ్యోతిషుక్కలుఫలంబుసిద్ధంబుగనున్నదని పలికినమాటలొట్టిబూటకంబులుకాబోలు!

హా! యెంతలో గతిమారిపోయెను! సమస్తంబు సర్వలోకాధీశ్వరుండగునీశ్వరునియధీనంబుగాని యొరులదిగాదుగదా! ఏక్షణంబున నేవిధంబుననుండవలెనోయదితప్పదు.

ఉ॥ అన్నులమిన్నచందమటులంచవచింపగడెందమందు, నే।
గొన్నసుఖంబు, నేడుగనుగొన్నవిచారము, నెంచిచూడనా।
కున్నధనంబు, సంపద, మహోన్నతకీర్తియు, నందమిట్లుబల్।
సున్నయిపోయినట్లుమదిస్రుక్కెడు, దిక్కెవరయ్యమిత్రుడా!

నందు—మిత్రమా! గతించినదానికైవగచుట గతజలసేతుబంధనంబుగదా! గానమనంబుననిసుమంతైనచింతనొందవలదు. ఏలనన, నీయందుప్రేమానుమతియైనయాయింతినొరులవరించ సంతసింపదు. నిజమ్ముమమ్మాటికినమ్ముము.

నలు—మిత్రమా! ఏమినీవాఙ్మాధుర్యము!

గీ॥ అవని, మిత్రమా! శర్కరయందులేదు।
లేదుసుధయందునను నెన్నలేదు లేదు।
లేదుమధుద్రాక్షకంబునలీల మెరయ।
మధుర మొకనీదుజిహ్వపైమహిమగులికె॥

మిత్రమా। నాయందుగల ప్రేమాతిశయంబునకానందంబు నొందితిని గాని, త్రిలోకపూజ్యులగుయాదేవతా శ్రేష్ఠులవిడనాడి, నన్ను వరించునని యెంచను. వారిరాకెఱుంగక నాయందింతదనుక యనురాగంబుగలిగియుండెను గాని వేరుగాదు.

నందు—ప్రేమ, భాగ్యాభాగ్యంబులును, నీచత్వఘనత్వంబును, యోచింపకయే జేయును. గాననాయింతి చెంత జేరును.

నలు—అట్లగుయెడ.

ఉ॥ సంపదలన్నిబాపినను, సారసనేత్రను, గోరకుండనా।
కొంపగుభాలునన్ధరణిగూల్చిన, ప్రాణినిడీయవచ్చినన్।
చంపకగంధినిన్విడువజాలదు; నాహృదయంబు, మిత్రమా।
తెంపువహింపలేను, సుదతీమణిపైవిరహంబువర్ధిలన్॥

అయ్యో! ప్రపంచజ్ఞానరహితుండనై మెలంగుచుంటినిగదా! భూతలంబున ప్రాణికోటికిబ్రాణంబుకన్న మానంబధికంబు, స్త్రీమోహావేశ పరవశుండనైమానంబువిడనాడనా? తప్పకనప్పలుకులునప్పణతితో విన్నవించెదను, అబ్బా! సారథీ! విదర్భాపురంబు సాయంకాలంబునకు యథావిధిగాజేరితిమి, మిత్రమా!

ఉ॥ అల్లదె, చూడుమా! డెసనుయాత్రులగుంపులు లేగలన్గనన్।
నల్లమువందుదత్తరములుత్పతిలంగను పారుచుండె, మేల్।
పల్లవపాణులకెవెతలపాలావతించగచందురుండు, తా!
నల్లదెతూర్పుదిక్కున, రయంబుననుద్భవమొందెజూడుమా॥

ఏమి, యీపురాలంకారంబు, బహువినోదంబుగనున్నయది! అహాహా!

క॥ నిర్గమనంబనుచును, బుధ!
వర్గము, వర్ణించ, వింటి, వసుధంగలచే!
నిర్గమమెహామరాళికి।
స్వర్గంబనుచుండభువినిస్వారూప్యముచేకె॥

మిత్రమా! యీపురశ్రేష్ఠప్రవేశంబునందు నాడెందంబుమిక్కిలిగ
కొందలంబునొందుచున్నదిగదా! ఏలనన, నిట్టియలంకారభూషి
తంబగునీపురశ్రేష్ఠంబుననుండి, దమయంతిఁగొనకమేపోవుటకు
మనంబుగొల్పకున్నయది, మిత్రమా!

చ॥ అదెగను, సౌధవీధులనహా! వనితామణులెంతొవింతగా।
వదనసమీపమందులవిపంచలబూనిజెలంగిమీటుచున్।
ముదమొనరించుచుండెను, విమోహములుత్పతిలంగజూడుమా।
సుదతుల, పొందుజెందగలసూరిజనంబులపుణ్యమెంతకో॥

మిత్రమా! సుప్రసిద్ధులుగానియీకాంతలేయింతసుందరంబునుచా
తుర్యంబునుగలిగియుండ, త్రిలోకప్రసిద్ధురాలైన దమయంతియెం
తటి విలాసవంతురాలోగదా! ఇట్టినిర్భాగ్యపూర్ణునకు నిరుప
మానలావణ్యసీమయగుభామయేలదొరకును? నాదురవస్థయిట్లుం
డదమయంతికడకు దూతికాభావము వహించవలసి వచ్చెనుగా!
హా! దైవమాయ పరమానందంబున ఫలార్థంబైవచ్చి ఫలంబునుం
గొనకదానినొకనిచేబెట్టవలసివచ్చెనుగా!

ఉ॥ ఇంతవిచారముంగనుచునేనెటుబోదును నామెజూడ "యో।
కాంతవరింపుమా, సురలకైయిటవచ్చితి" నంచుజెప్పనో।
రెంతయునాడజేమిగతియేమినొనర్తును, కాంతనెట్లుమ।
ర్మింతును, పేరుజెప్పక వరించదలంచిసుఖంబుగాంచగన్॥

నందు—మేరుసమాన గాంభీర్య ధైర్య సంపన్నుండవయ్యు, ఏలజేలత
నంబువహించుచుంటివి. ధైర్యంబునకవసరంబాపత్కాలంబుగాని
వేరుగాదుగదా! ఎట్లయిననుసహించుకొని యాయింతికడకేగియీ
వార్తదెలుపుటుచితంబు. పైకార్యంబుదైవాధీనంబు.

నలు—మిత్రమా! ఎంత సహించుకొనియెదమన్న నాసారసాక్షి గు
ణంబులునిరంతరంబునాడెందంబును దహించుచున్నయది. ఇంతటి
విచారకారణంబ పూర్వజన్మపుణ్యంబు.

చ॥ స్మరణకువచ్చిసంగతులుస్వాంతమునందువసించుచుండనే।
కరణినిదెల్పువాడ, నికకంఠముగద్గదనొందెనంచతా।
గరపినమద్గుణంబులనుకాంచిసఖీమణినన్నువేడనే।
కరణినిదప్పకొందునవుగామరణంబువిధాత!నాకికన్॥

ఎంతవిచారించిననేమియుఫలంబులేదుగా! ఎట్లయిననీమందిరంబున
కరగిదమయంతిగనిజీవితాదూతికత్వంబుబూని, నయ్యింతితోయీ
వార్తలన్నియుఁ దెల్పి క్షణంబునవచ్చెద, నిచ్చటనిలువుము.

సందు——మంచిదిశీఘ్రంబుగఁబోయిరమ్ము.

నలు——[మందిరంబునకుఁబోవుచున్నాఁడు]

[దమయంతియు, నామెచెలికత్తెయైనకుముద్వతియు సంభాషించుచున్నారు]

దమ——చెలియా! కుముద్వతీ! అప్పుడాయంచనే——

[అనిసిగ్గుచేతలవంచుకొని నూరకొనుచున్నది]

కుము——అమ్మా! ఝుడియాకవచించుము.

గమ——ఎంతయోసంతాపంబుగలుగుచున్నయది.

నలు——(తనలో) ఈమందిరంబుననేదియోసంభాషణ వినవచ్చుచున్నయది. ఆయింతులమధ్యను దమయంతికాంతకూడయుండవచ్చును, లేనియెడ "అంచచే"——అనియూరకున్నకాంతయెవ్వరైయుండును? తప్పకదమయంతియే.

[అనివంగిచూచి]

(తనలో) ఆహాహా! హృదయమా! యేమి! యీతత్తరంబు! కన్నులకరువుదీరునటులఁగాంచుము. బింబంబులఁగేరునధరోష్ఠంబుచలింపుచుమాటిమాటికిసగంబుజెప్పి సిగ్గుగొనముద్దులగులుకఁ బలుకఁగలయచ్చిలుకలకొలికి యేసీదమయంతి.

ఉ॥ అందముదీనిరూపుమకరందముచందముదీనిమోవియుఁ।
విందముదీనిమాటయరవిందముచందముదీనిమోముగ।
గ్గొందముదీనితీవిమరిగుందముసుందరిగూడగానెయా।
నందముమందిరంబుచెలియందముడెందముగందజేసెడిఁ॥

రెప్పవేయకవంగిచూచుచునిలుచుండెదను.

[అనిచూచుచున్నాఁడు]

కుము——చెలియా! దమయంతీ! సకలసౌభాగ్యసంపన్నురాలవగునీవదనారవిందంబుననించుకకినిసూచికంబుకానవచ్చుచున్నదేమి! ఎంతటిరహస్యంబైనను చెలులతోఁజెప్పుట కరమరలేదుగదా! ఎల్లి స్వయంవరంబయ్యెను, నుల్లంబుననానందంబునొందవేమి! అలనా

డాకయంచలగుంపుననొకయంచ నీచేబట్టువడి నిషధాధీశుండగునలునిగుణంబులెన్న నావన్నెకానియందు మోహంబుగలదానవై, యాతనియందనురాగంబుగలదని వచింపుమని యాయంచతోబ్రార్థించుచుంటివి. ఆమహాపురుషునికొరకు గాదుగద! యింతవగచుచుంటివి!

దమ—హా! నైపుణీ! ప్రాణమిత్రమా! ప్రాణసమానురాలవైన నీకన్ననాకెక్కుడెవరు. చెలియా! ఆనలుండు శత్రుజనకాననదవానలుండట! అట్టిరాకుమారునిసౌందర్యంబెన్న నాపన్నగప్రభువరునికైననలవిగాదట! ఓయన్నులమిన్నా! ఆవన్నెకాడెన్నడైన నాకన్నులబడునా?

నలు—(తనలో) ఏమియీవాక్శ్రవణానందంబు! ఇంతయనురాగంబుగలకాంతను నేగొనకుండ నాదేవతలవరించుమని యెట్లుచెప్పుదును! ఆయింతి మదీయగుణోత్కర్షనువర్ణింప దుఃఖంబును సుఖంబునుగూడగలుగుచున్నయది.

దమ—చెలియా! ఆయంచవచించినప్రకారమా సుందరాకారునిరూపలావణ్యంబులు నాడెందంబున లిఖితంబులై నన్నెడబాయకున్నయవి. చాపికితోడా పంచశరుండువిల్వంచి శరంబులచే ముంచుచున్నాడు. అసుందరాకారుండు నాయందుకృపనిడి మోహించునో మోహించడో గదా!

నలు—(తనలో) ఆహా! పాపము, దమయంతి యెంతవెఱ్ఱిగా దలంచుచున్నయది!

చ॥ రతినిగలంచునందమున,రంభనుగెల్చువిలాసవైఖరిన్।
అతివదలంచముంచువిరహాంబుధినిన్ మురిపించుభారతీ।
సతినివివేకమందొగినిసారసనేత్రకులోపమెద్దినా।
మతినిగదాదగుల్కొనియమానవతీ, మణిభీతినొంకెదున్॥

అయ్యో! నేనుదలంచుకొను వాక్యంబులన్నియు విమోహంబులుగదోచుచున్నవేమి! అలలనామణికిసుందరంబునుంగలదు. నాకామెయందుమోహంబునున్ గలదు. గానిమధ్యనకట చిక్కులెక్కడికిబోవును!

దమ—ఓకామదేవా! ఓపుష్పాస్త్రుడా! అతి సుకుమారంబులైన నీపు

ఘృంబులకీవాడి యేలగలిగెనురా! ఘోరా! కాముకహృదయసం
చారా! చోరునివలెనెగురుచు బెదరి మదవతులచెందజేరివదరుటకి
దియెదరా? చాలుచాలుపదరా! ఓయనంగా! దొంగతనంబునసా
తపాపుంగవుండగు శివునిభంగపరచగాగాదురా! యంగవిహీన
తసంభవించెను. దొంగతనంబు మీయింటనే యణంగియున్నదిలే!
గొల్లవాడలోనున్న గోపికాంగనలవెన్ననప్పొంగుచు దొంగిలించి
నీతండ్రివెన్నదొంగయని పేరువడసెను. విత్తొకవేసిన చెట్టొకటి
మొలచునురా! దొంగవానికిపుట్టబట్టియే దొంగతనంబబ్బెను. ఓమ
దనా! కాముకహృదంతరసదనా! మదవతులనేచుటొకటియే నీ
కున్నపసదనము. త్రిలోకభక్తగణవశంకరుడైన శంకరునిచేనాలం
బుననీల్గిననీశౌర్యంబెవరెరుంగరురా! వినినిన్ననేల? నావన్నెకా
డగునైషధుండీయెడ గైకొన్నయెడ నన్నేమొనరించగలవు! ఓచం
ద్రా! సకలగుణసాంద్రా! పెద్దవాడవై ముద్దుమురిపెంబులసద్దుచే
యమూరుగూడదగురా! నేపగరా! నన్నేచనగరా! గురుసతియ
యనిపరిహరింపక యరమరమీరమరుకేళిగూడిన నీపరువెవరెఱుం
గరురా! ఓరి శాకరా! అనిశంబుమమ్ములబాధించుటనుచితంబనితల
లంచవేమిరా! ఓపవనా! నిరంతరసంచారోపవనా! ప్రేలయీవలు
వనిచలంబు. గోలననిమైనజాలిలేదేమిరా!

కుము—నెచ్చెలీ! మదనతాప భరితురాలవై మనంబున కొందలంబు
నొందనాకున్నసంతాపమింతింతయన నలవిలేదు. ఇంకనీకొకశు
భవార్త దెలిపెదవినుము. నిన్నటిసాయంకాలంబున, నందుడను
వాడు, నలునిమిత్రుడట! యాతండెవ్వరితోనోతననామధేయంబు
ను, తనరాకకుకారణంబును, ఎఱింగించుసమయంబున నలుండిచ్చ
టికివిచ్చేసినట్టువినియున్నాను.

దమ—అబ్బా! నెచ్చెలీ! ఎంతటిశుభవార్త వచించితివి! ఏమి! నలమ
హారాజుగారేవచ్చినారా!

నలు—(తనలో) ఓడెందమా! ఎంతతత్తరంబు నొందుచుంటివి చూ
డుము.

చ॥ కనుగవద్రిప్పుకొంచు, ననుకాంతునిగామదినెంచికొంచు, త
న్ననువుగజూచికొంచు,నహహా! నలరాజిపుడొచ్చెనంచుయా!

వనితనుముద్దుగొంచు "శుభవార్తవచించితి" వంచునెంచని।
ద్దినమెపవిత్రమంచు, సువతిమణిపల్కెడుమోహపాశమ్మై॥

ఇంకనైననీసంతాపమణగినదిగదా! అబ్బా! మరలవెతనొందుచుంటివేమి! ఓహోహో! రాయభారంబుస్మరణకువచ్చినదికాబోలును

గీ॥ రాయభారంబుచేసిదిమాయయనుచు।
దలచికలికిపైవిరాళినిదగుబుగొలుప।
జేయుచుంటివి, డెందమా! చెల్లదింక।
నొరులశుభమందునెప్పుడునోర్పునుంచు॥

ఇంకనైనధైర్యంబు వహించుకొని, వారియెదుటకుజని మోహావేశుండనుగాకుండ, నాయింతితో నావార్తను దెలిపెదను.

[అని యెదుటకుబోవుచున్నాడు]

[వారిద్దరును తత్తరంబున లేచుచున్నారు]

ధమ—చెలియా! అసమానలావణ్యగాంభీర్యరాసియగు నీమహాపురుషుండెవ్వరో! అత్యంతంబాయుధధారులచేసంరక్షితంబగుచు, పోతుటీగకైన జొరనశక్యంబగు, నీమందిరంబున కేవిధంబునజనుదెంచిరో! అంచవచ్చించినవిధంబున రూపవిభవాతిశయంబులుగలయీమహాపురుషుండునలమహారాజుగారుకారుగదా!

[అనిసిగ్గుననొక్కరినొకరు జూచుచున్నారు]

నలు—ఓకాంతలారా! నన్నన్యునిగాదలంచుచున్నట్టు దోచుచున్నయది. నేనునిషధేశ్వరుండైననలరాజును.

దమ—(చెలిమొగంబుజూచినవ్వుకొనుచు కనుసైగజేయుచున్నయది)

కుము—దేవరవారీరత్నఖచితంబైనసింహాసనంబుననించుకగూర్చుండవేడుచున్నారము.

నలు—చెలియలారా! మేముస్వస్థచిత్తులమై యిచ్చటగూర్చుండుటకు రాలేము, దూతికాభావంబునజనుదెంచినారము.

దమ—(తనలో)అబ్బా? డెందమా! ఎంతలోకొండలంపులచాలైతివి నీయాశాబంధ మీక్షణంబుననొక్కమాటచేతనే తెగిపోయెనుగా! ఈక్షణంబునసిగ్గువహించిన కార్యంబుసఫలంబుకాదుగాన సిగ్గువిడువుము.

(ప్రకాశముగా) ఓమహారాజా! మీరట్లానతీయనగునా? అంచచే

బహుదినంబుల క్రిందట మీగుణంబులు వర్ణించబడ, నేనప్పటనుండి కెప్పుడైన నెఱుంగక, మీపై కన్నులనిడుకొని కడుదినంబులుగడపిన దానను, పరిణయంబై మరణంబు లేకుండ జేయుము.

నలు—మరణంబు లేకుండజేయుట కేనిచ్ఛ కరుణించితిని.

దమ—దేవరవారువరించినచో గానేరదు.

నలు—అంతకన్న నిరపాయంబైన యుపాయంబుగలదు.

దమ—దానికెవ్వతి రేకంబయినయుపాంబు మరణంబు.

నలు—సంగతి దెలియకపోవుట యేలోపంబు.

దమ—దేవరవారినివరించుటకన్న యానందంబైన సంగతినాకీభూతలంబున లేదు.

నలు—భూతలంబువిషయమైనసంగతియే గాదు.

దమ—స్వర్గస్థులయం జేనియునామనంబుగొల్పదు

నలు—పరిహాసంబుననను చుంటినని యిట్లనుచుంటివి గాని వేరుకాదు.

దమ—నిజంబు, ముమ్మాటికి నేనింద్రాదులనైన వరించను.

నలు—నేనింద్ర, ధనద, వరుణ, యములకు దూతగా నంపబడితిని.

దమ—దేవరవారీ వారిపాణింబు మారువలక కనిల్పగోరెదను.

నలు—తరుణీ! యట్లనుటతగదు. దేవతలు జరమృత్యు భయాదిరహితులు, మహానుభావులు, మానవులు వారిపాదరజోలేశంబునకైనను జాలరు-వారునిన్నుకోరియున్నారు- గానవారిలోనొకనివరింపుము.

దమ—[కన్నులనీరుపెట్టుకుని]

ఓదయామయా! అల్లనాడాదియంచ చేవిని, నీసుగుణరూపవిభవాతిశయంబులు దలచుకొనుచు దినంబులుగడుపుకొనుచున్నదీనురాలననియుమనను కనికరంబుంచవా? ఇంకనీ మేనబ్రాణముంచవా? ఎంచరానివిరహంబున ముంచెదవా, నాపాలిటినించువిలుకాడవని యెంచుకొనుచున్న నన్నువర్జించెదవా? ఏల యూవలువనిచలంబు.

[అనిపాదంబులపైపడుచున్నది]

నలు—(తనలో) ఈయింతిసౌందర్యంబునుయనురాగంబునున్ జూడ గలనయిననీలలననుబాయలేను- దేవతాభయంబొకకోటియై బాధించుచున్నయది, ఓహృదయమా! యీసమయంబున నేమిజేయగలను. సఖియనులెమ్మని వేడుకొనియెదనుగాక.

ఉ॥ మానవతీమణీ? కినుకమానవే? నీబటువై నగుబ్బలన్।
ఊనకరంబులందుముదముప్పతిలంగను పెట్టి కావవే?।
మానక కాముకేళికిని, మానినిరో? పొలుపొందఁ జేర్చవే।
గానయనుంగు దేవతలకై తగుజాబునొసంగ యొప్పినన్॥

దమ—(లేచి) ఓసదయహృదయా? వారునాచేవరింపబడుటకై వచ్చినవారు- వారినేనెట్లుయొప్పింపగలను. "వారియందరిసముఖంబునవారియెడ నేవిముఖురాలనై మిమ్మువరించినచో మీయెడఁగోపంబించుకైనగన్పింపదు" ఈపలుకులు నాపలుకులుగ దేవతలకు దెలుపుము,

నలు—చెలియా! నిరపాయంబైనయుపాయంబుగంటివి. ఈచిఱుక పలుకులు నాచెవులకు పరమానందంబునొసంగుచున్నయవి. అట్లనేచేయుదును.

దమ—చిత్తమట్లనేచేయుదు,
సుము—మహారాజా! మేముసెలవుపుచ్చుకొనియెదము.
సఖు—మహారాజా? అనుగ్రహించిసెలవిప్పింపుడు.

నలు—ఆహా? ఏమి! ఓయింతీ? ప్రత్యేకించినాయందుగల ప్రేమాతిశయంబును జూపుచుంటివి [అనినవ్వి] మంచిదట్లనేపొమ్ము. నేనునుపోయెదను.

[అందరునిష్క్రమించుచున్నారు]

గద్య॥ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావారరాకాసుధాకర, రా
జబిరుదాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హరితసగోత్రపవి
త్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్
దార్ వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాద
జనిత, కవితాధౌరేయ, భుజంగరాయ
నామధేయ, బుధజనవిధేయప్ర
ణీతంబయిన "నలనాట
కంబు" న ప్రథ
మాంక
ము.
సంపూర్ణము
శ్రీ

శ్రీ ర స్తు.

నలనాటకము.

ద్వితీయాంకము.

రంగము—విదర్భాపుర వివాహమంటపము.

[ఇంద్ర,ధనద,వరుణ,యములు నలరూపధారులై ప్రవేశించుచున్నారు]

ఇంద్రు—కుబేరా! ఆయింతి యెంత నలరాజునకై వేడినను సుమంతైన వరించనూహించక మనసముఖంబుననే యాతని వరించెదనని వచించినట్లా నలమహారాజు చెప్పెనుగదా. ఏకరూపధారులమై యీపంచకంబున నెవ్వనిని నలునిగా గ్రహించునో? ఆకాంతకాయన యందనురాగంబునకు గారణంబేమియో? జరమృత్యుభయాది భయంబులచే జెలంగుచు భూతలంబున మెలంగెడియా నలుని పాటిచేయము కాబోలును.

కుబే—సోదరులారా! మనమనోచాపల్యంబునకు నట్టియు నారదవచో విశ్వాసంబునఁ బట్టియు, నిచ్చటకరుదెంచితిమి గాని, మనకాయింతి పాటికాంతలెంతయును గనుపించకనే తెంచితిమిగాము గద! ఇంత వగవనేల?

వరు—కుబేరా! ఆయింతిచే వరింపబడుటకై నిందెవ్వరు పరితపించుట లేదు, గాని నిందరిలో పరాభవంబునకై వగచుచుంటిమి.

యము—అన్నలారా! మనరంభాదిసుందరులయందంబున నెందులబోలని యీమందురాలగు దమయంతియే నాసుందరి. ఇంతగుందెదరేమి?

[పుష్కరుడు ప్రవేశించుచున్నాడు]

పుష్క—(సభవంకజూచి) అన్నా! నలరాజా!

[అనిసగము జెప్పి] (తనలో) వీరందరును నలరూపంబుల నేయుంటిరి. ఇందులో మాయన్నగారెవరో యెఱుంగకుంటిని. యేమియీ మాయ!

(ప్రకాశముగా) అయ్యా! తమనామధేయంబులెవ్వియై యుం
డును.

దేవ—"నాపేరునలమహారాజు"

[అనినలువురుబలుకుచున్నారు]

పుష్క—ఏమి? మీరందరునుయాకారంబుననేగాక నామధేయంబుల
నునొకటిమేనా?
ఇదియేమియోదొంగతనంబుగానివేరుగాదు.

[నలమహారాజు ప్రవేశించుచున్నాడు]

నల—ఓహోహో? ఈమందిరముసమస్తజనవినోదంబై వెలుంగుచు
న్నయదికదా!

ఉ॥ ఇందునరాజవర్గమరవిందదళాక్షినిబొందగోరిమే।
లందములన్వహించ, నిజయందములిందునప్రస్ఫురింపనీ।
కుందనకుడ్యమందుగనగొందుమపారశుభోదయంబునీ।
మందిరమిందిగాసతికిమందిరమైవెలుగొందుబొందునన్॥
ఓహోహో! తమ్ముడా! పుష్కరా!

[అనిపుష్కరునిదగ్గిరకుబోవుచున్నాడు]

దేవ—"నాతమ్మునట్లుబిలువనెవ్వడవు".

[అనినలువురునుబలుకుచున్నారు]

పుష్క—సభికులారా! ఈతండునిజంబుగ నలరాజేయైయుండిన నా
యందింతసోదరస్నేహంబుగలడా! చిన్నపాటనుండిజ్ఞాతివిరోధం
బునన్ చెలంగుచుండు మాకిట్టిస్నేహంబెన్నడునులేదు. ఈతండె
వ్వరో నలరూపంబుననుండి నలమహారాజుగా మోసపుచ్చుచు
న్నాడు. ఈగనిరూపంబుననున్న నీనలుగురిలో నెవ్వడో నలుడై
యుండును. ఈతండుమాత్రము నిశ్చయంబుగ నలుండుకాడు.

నల—పుష్కరా! ఇందులోనారూపంబుననున్నవారెవరు?

[తననుజూచుకొని సభవంకచూచుచున్నాడు]

పుష్క—ఈనలుగురును నీవును, యొక్కరూపంబున నేయుంటిరి. మీలో భేదంబుగన్పించదు.

[అని దేవతల వ్రేలితో జూపుచున్నాడు]

నలు—(తనలో) ఏమి? యీవింత; ఔనునిశ్చయంబుగ నారూపంబు ననేయుండిరి. వీరెవ్వరైయుండవచ్చును. దేవత లీవిధంబున నా రూపంబునవచ్చిరి గారుగదా? ఔనునిశ్చయంబే. దమయంతివారిసముఖంబున విముఖురాలై నన్నువరింతునని పలికినదిగావున, యీమెయందాగ్రహచిత్తులై, యామెను మోసబుచ్చ నారూపంబు నవచ్చిరి. ఇదినాకును దమయంతికిని సమంజైనవిచారంబెకాని వేరొండుకాదు వారిలోనాకరినలరాజుగా భ్రమించదుగద! ఏమి నాదురవస్థ యెదురుగుండావచ్చుచున్నదే?

(ప్రకాశముగా)

ఉ॥ అక్కట! దేవవర్యులిటనక్కమలాక్షిని మోసపుచ్చనా।
యొక్కవిలాసముల్గొనె, నహో! లలనామణి యెట్లుగాంచునే।
నిక్కడనేమిజేతు; దరియెయ్యది? మర్మముదెల్పకాంతకున్।
నిక్కరణిన్ విధించె, నికనెక్కడిభోగము? దుఃఖమొక్కటే॥

[దేవతలునలువురునీపద్యము నేచదువుచున్నారు]

నలు—అయ్యో! నేనాయింతికొరకు పరితపించుచుండ, నీపంచకంబు ననలుండితండని తెలియకుండ నలువురునీవాక్యము నేచదువుచుండిరి.

పుష్క—సభికులారా! యీతందుబహుచాతురిగా గనుపించుచున్నాడు. నిజంబుగ దానునలుండైనచో నింతవగపేల?

నలు—తమ్ముడా! పుష్కరా! ఇంకనైననన్నానవాలిడకుంటివేమి?

[ఈవాక్యమునే దేవతలునలుగురుపలుకుచున్నారు]

నలు—విధివిధించినవిధిని నేవిధినిదప్పించుకొందును. ఏలాగునైన ననుభవించకతీరదు.

[భీమరాజు ప్రవేశించుచున్నాడు]

భీమ—(తనలో) ఓహో హో! సౌందర్యవిజితమారులగు రాజకుమారులచే నీసభామందిరంబు మిక్కిలిగనలంకరింపబడినది. ఇదియింతయు నాపూర్వజన్మసుకృతంబెకాని వేరొండుగాదు.

(ప్రకాశముగా)

ఉ॥ సుందరమూర్తులార! యిట, సుందరినిన్వరియింపగోరినా!
మందిరమున్న పిత్రమునమందముగావానరించినారునే।
నందుదు మోదమిందుకదు నందమునొందెద మందిరంబుబన్।
పొందునుగన్నసిద్ధిపము పొందగజాలు, సఖండభాగ్యగన్॥
ఓమహానుభావులారా నా జన్మముతరించినది.

[అసికూర్చునుచున్నాడు.]

[దమయంతియు, చెలికత్తెయు, ప్రవేశించుచున్నారు]

కుము—నెచ్చెలీ! దమయంతీ, యీసభామందిరంబున వెలుగుచున్న యీమహాపతులయాకారములు సవిస్తరంబుగ గనుచుంటివిగద.

దమ—వారియాకారంబుల గనుచుంటిగాని వారినిత్తరినిలచు కవివరించుము.

కుము—నెచ్చెలీ కనకంబుకమ్మిదీసినరీతి మేనుచాయవెలుగొంద నుదుటకస్తురిదిద్దికనురెప్ప వేయక మనలనేగాంచుచుండునాభూపతి, కళింగభూపతిపేరుమార్వకుడు.

దమ—ఈతండురూపలావణ్యాతిశయుండనుటకుసందియంబెంతయు లేదుగాని నెన్నుదురవిశాలంబు గన్పించకున్నయది ఈతనియందైశ్వర్యంబభివృద్ధిగానేరదు గాననింకొకని దెలుపుము.

కుము—అందంబునకాటపట్టయి, అతివిలాసవైఖరులగూడియున్నయా మహారాజు మాళవదేశాధీశుండు, పేరు"సుపర్వకుడు"

దమ—ఈపురుషునకు నేత్రములయందు రక్తిమగనుపించదు గాననింకొకని దెల్పుము.

కుము—అమరాకారుండగు రాకుమారుండుమగధదేశాధీశుండు అతనిపేరు నిర్వాణకుడు.

దమ—ఇంతీ! అతనియందు వాకనురాగంబు గనిపించదు ఇంకొకని దెల్పుము.

కుము—అంగసౌందర్యంబున ననంగునిగర్వంబుబొంగుచు నంగజేయునీతండు నలమహారాజు. [అనిప్రేమతో] యీతండును నలమహారాజే! ఈతండునునలమహారాజే.

[అనినలుపురు జూచుచున్నయది] ఏమి! యీపంచకంబొకరూపంబుననేయున్నయది.

దమ——అయ్యో! ఒకరూపంబుననేయుండిరేమి? చెలియా! కుము ద్వతీ! నలునెఱుంగుసాధనంబద్ది? అయ్యో! ఇసుమంతైన భేదంబుగ న్పించదేమి? హా? దైవమా! ఆపత్తుమీద నే యాపత్తును గల్పించు చుంటివేమి? చెలియా! నీగ్గుమనంబుననిసుమంతైన నుంచుకొనకీ పంచకంబుననలమహారాజెవ్వరో తెల్పుమని ప్రార్థించెదను.

(ప్రకాశముగా) సభికులారా! ఈపంచకంబున నలమహారా జెవ్వరో యెఱింగింపగోరుచుంటిని- సదయహృదయులై నాకిప్పు డెఱింగింపుడు.

నలు——

క॥ ముదముననహంసచెవినినిక
హృదయంబుననిల్పినట్టిహృదయేశుడనే।
ముదితా! సందియమెందుకు?।
నదమిన్నన్నేలుమింక నలుడనుసుమ్మీ॥

[ఈపద్యమునేనలుగురుదేవతలు చదువుచున్నారు]

దమ——ఆహా! దైవమా! ఏమిగతి. వీరందరిలోనొక్కడైన నలునికానని యనరేమి? ఇందెవ్వరినలునిగానెంచుకొందును దైవమా! అపదస హస్రంబునున్నాటి యతిప్రయాసంబొంది నన్ననతిక్రమణీయంబైన యాపదనుబెట్టుచుంటివేమి? అంచచేనలునిగుణంబులువిని చిరకా లంబుననుండి నలునియందింతింతనరాని యనురాగంబునేటితో నే లపాలాయెనా! ఆమహాపురుషునియానవాలు పట్టుటకైననునో చుకొననైతినిగదా! ఈకార్యంబునకై కడువెతలనొంది నొందికడ గాంచలేని యీజాతకంబింత నిర్భాగ్యజాతకంబుగా నాయెనా? భూతలంబుననేకాంత పరిణయంబునకైన దేవతలువచ్చినారా, వచ్చినచో రాయభారంబులంపిరా? పంపినవరించనన్నింత కో పంబువహించిరా? అనురాగంబులేనికాంతతో గలయుటవారికొక యానందంబా? తాపాటియందంబుగల సుందరులాలోకమందు నలే రా? రంభోర్వశాదులయందంబు ముందర నాయందంబెందుకైన నుపనికివచ్చునా? ఎంతవిచారించిననేమియు ఫలంబులేదుగదా! ఇం కనాదేవతలతో నలునెఱింగింపప్రార్థించెదను.

దండకము॥ శ్రీమన్మహాదేవ దేవ దేవేంద్రముల్లోకనాథా! దయాకార
మిమ్మెన్న నే నెంతదానన్, దయం జూచినన్గావుమీ! దేవరంభాదికాం
తల్ సదా నాకలోకంబునందింపుమీరంగ, గానంబు సేయంగ మోదం
బుగాంచన్ త్రిలోకైకనాథుండవంచున్ జనాళుల్ నుతించన్ దయం
గాంచకుండన్ దరంబే దివిం దేవ దేవా? వివేకంబు లేదయ్య నాకింక!
నెన్నంగ నే మర్త్యకాంతన్ ననుం గోరమీ కాంతయున్గాదు నే? వే
మకొందుర్ దయాకారులై పూర్వరూపంబులన్దాల్చినన్గాచి దేవాన
లుర్ గూర్చుమీ! దేవ? దేవా? సురేంద్రా? నమస్తే నమః॥

ఇంద్రు—ఓహో హో? సభికులారా! యీకాంతకు నలుని యందుగ
లయనురాగంబునకు మేమెంతయు సంతసించినారము- ఇదె, మా
పూర్వరూపంబుల ధరించుచున్నారము- ఈతండె నలుండు. [అని పూ
ర్వరూపంబుల ధరించుచున్నారు]

దమ—దేవా పూర్వరూపంబుల దాల్చి నన్ను బ్రతికించితిరి.

[అని నలుని మూపుపై పూలమాల వేయుచున్నది.]

ఇంద్రు ఉ॥ ఇందరి రాజవర్గ మరవిందదళాక్షిని గోరివచ్చినన్।
బొందనలుండలం చిపువుబోడి మనంబున జిక్కలెన్నియో।
పొంది, తుదన్ సుఖంబుగనె పుణ్యజనుల్ గనుచుండ నిందునీ।
సుందరి నీతసింగలపి శోభిలె, బ్రహ్మవివేక మేర్పడన్॥

నలమహారాజా! మేము గోరుకాంత నీ చెంత జేరెనని మాకిసుమంతై
నను కోపంబు లేదు సుమీ?

నలు—ఆర్తరక్షాపరాయణులగు తమబోంట్లకట్లుండుటయ సహజమే.

ఇంద్రు—రాజా! మాయాశీర్వచనప్రభావంబున పుత్రపౌత్రాభివృ
ద్ధుండవై యభివృద్ధిం జెందగలవు.

భీముడు—దేవా! తథాస్తు! అట్లనే యగుగాక

ఇంద్రు—రాజా! నీయజ్ఞంబుల హవిర్భాగంబులు ప్రత్యక్షంబుగ
గొందుము.
అగ్నియు, వరుణుడును, నీవలచినచోట్ల జలాగ్నిహోత్రంబులు
గలుగునట్లును, కుబేరుండు, నీధనసంచయంబులక్షయంబులగునట్లు
ను, వరంబొసగుచున్నారు.

భీమ రాజా! యిటు వినుము-

చ॥ కలికిమొముఖాంబుజంబునవికాసముగన్గొనిరాజులెందరో-
వలచిరివారిలోన "నలపాలకుడొక్కడె" కీర్తివంతుడిం।
చెలమినిభీమరాజ! గనుమెంతొసుఖంబటుచెందమందునీ।
నలుడుమహాపవిత్రుడని నమ్ముమునెమ్మదినిశ్చయంబెకా॥

భీమరాజా! నిశ్చయంబితండుపవిత్రుండు! నీజన్మంబుకూడపవిత్రంబనిముమ్మాటికివచింపగలను.

నలరాజా! యీయిందిరాసుందరియనందగు నీసుందరితోగూడ నిషధపురమందిరంబులకుజనిసుఖంబుగనుండుము.

నలు—చిత్తమట్లనే జేయుదును.

[అని, నలుడును, తగుపరివారమునునిషధపురమునకుబోవుచున్నారు]

ఇంద్రు—సోదరులారా! మనమువిచ్చేసినకార్యంబు వచ్చినట్లుగానే జరిగినది. ఈచిలుకలకొలికియగునీకలికికిని, నలునకునుదాంపత్యంబుబహుయనుకూలంబుగ దోచుచున్నయది- మనలోకంబునకిక బోదము.

[అనికొంతదూరమునడచి]

దమ్ములారా! అదె! వచ్చుమహాపురుషుండెవ్వడైయుండుసు.

కుబే—అన్నా! దేవేంద్రా! పరమానందంబున నాదులకైనించుకైన దలయెత్తకవచ్చుచున్నీమహాపురుషుండుద్వాపారకలి, ఆతండెందునిమిత్తంబై యరుదెంచుచున్నవాడో! ఎవరికొంపనిప్పలంబుగ జేయనున్నాడో యెఱుంగరాదు.

ఇంద్రు—తమ్ముడా! నాకునుయట్లనేతోచుచున్నయది.
(ప్రకాశముగా) ఓకలిపురుషా! ఎక్కడికోపోవుచుంటివి.

[కలిపురుషుడు పలుకకతలవంచుకునిపోవుచున్నాడు]

ఇంద్రు—కలిపురుషా! పలుకవేమి ఎందుకుపోవుచుంటివి.

కలి—ఓహో! దేవేంద్రుడవా? ఎక్కడనుంచితమరాక, ఏమి! బహుకాలదర్శనము.

ఇంద్రు—త్రిలోకంబులనాలోకించ, దమయంతితోనెనయగుకాంతనెచ్చటనుగనంగొనమనివిని యాయువతిచేవరింపబడుటకైవిదర్భాపురంబునకరిగి, తుదకునిష్ఫలులమైపోవుచుంటిమి.

కలి—ఏమి! ఆకాంతయొరులనెవ్వరినైనవరించెనా? పరిణయంబైనదా?

నేనాయింతిచేవరింపబడుటకై పోవుచుంటిని.

ఇంద్రు—వెఱ్ఱివాఁడా? ఆయింతిపరిణయంబులెస్సగాజరిగినది. ఆయింతిపరిణయంబునకై రానైతినని యించుకైననువిచారింపబసిలేదు- ఆయింతినలునియందనురాగముగలదై యందరినివిడనాడియాతనినే వరించెను.

కలి—ఆబోటిమీ పాటిప్రముఖులసముఖంబునవిముఖురాలై, ఆదుర్ముఖునివరించెనుగా? ఏమీ? నలునియందా మోహాము? ఐననీనిర్భాగ్యునకా యింతిదొరకునా? ఐననేగోరుకాంత నాతని చెంతజేరెననిమనంబునచింతగలుగుచున్నయది- గానవానికొకమాయజూదంబుగల్పించి, రాజ్యంబుగోల్పోజేసి, దంపతులనడవులనెడబాపి లెక్కలేనియిక్కట్టులబెట్టెదను- ఛండాలుండగునలుండీకలిపురుషుండులేడనుకొనిమేనుకాబోలు, తగినపరాభవంబనుభవించును లే-

[అనితలపంకించుచున్నాడు]

ఇంద్రు—కలిపురుషా! నిరపరాధియగునలునియందిట్టి యాగ్రహంబుగల్పించుకొనుటుచితంబుగాదు. ఆమహాపురుషుండించుకైననన్యాయంబెఱుంగడు- ఆకాంతకాయనయందనురాగముండివరించినచో నాయనేమిచేయగలడు? లోకంబునసెవ్వరికిస్వఫలాపేక్ష లేదు గాననతనిగాసిపుచ్చుట మోసంబుగానివేరుకాదు.

కలి—దేవేంద్రా! మీరెన్నిచెప్పినను నామనంబొప్పుకొనకున్నయది నిశ్చయంబుగపోయి నేనాతనిపీడింతును, ఇదె, నిషధపురంబునకు పోవుచున్నానుమీరులోకంబులకుబొండు.

[అనిపోవుచున్నాడు]

కలి—(తనలో)ఈదేవతావాక్యంబంగీకరింతమనినా ప్రభావంబించుకైనగన్పించదు- గానవీరిమాటలపాటిసేయక నేనీనిషధపురంబుజేరితిని- ఈనలమహారాజు మహాత్మ్యంబునవచ్చిననిన్నాళ్ళకు నీతనియందుజేరశక్యంబాయెను- ఈతనినిబుష్కరునితో జూదంబాడించి పాచికలయందుజేరి యీతనిసర్వరాజ్యంబుగోల్పోజేసి నేసుఖంబుననుభవించుచుంటిని-నేడుగదా!సుదినంబు- అదుగో!విన్నదైన

వదనారవిందంబుగలవాడైనలుండిటవచ్చుచున్నాడుఅతనివంతయంతయుమాటునజేగివినియానందించెదను.

[అనిమాటునకుబోవుచున్నాఁడు]

నలు—(తనలో) హా! దైవమా! త్రిలోకైకసృష్టికర్తా! ఎంతటివారునునీయాజ్ఞాబద్ధులుకానివేరుకారుగదా!క్షణంబునసుఖంబునుమరియొకక్షణంబునదుఃఖంబునుగల్పించుటకేవెసమర్థుండవుగానియొరులెవరు! ఇంతపాపకర్మునకాపరమసౌకుమార్యంబుగలపణతినేలపరిణయంబుజేసితివి! ఆపణతిపాల్లేమిగాబోవును! నేరాజ్యంబుగోల్పోయితినన్నమాటవినియాకాంత చింతాక్రాంతురాలైవగచివగచి, యుంచనిల్లులేకనాపిల్లలదనపుట్టినింటికంపెనట, అయ్యో!బిడ్డలారా! మీముద్దుమురిపెంబుల జూచియానందించుటకైనను నోచుకొననైతినా!

మ॥ పలురాజోత్తమసచ్ఛిరస్థితలసన్మాణిక్యకోటీరముల్।
దలక్రిందైవెలుగొందగప్పములిడన్దారాజవర్గంబునున్।
దిలకించున్సదయార్ద్రభావమున నాధీరుండు నేడిట్లుభూ।
తలమందున్నిలువంగవచ్చెనాకడేదారిద్ర్యముఁబొందుచున్॥

ఆదమయంతి యత్యంత సుకుమారురాలుగదా! అట్టికాంత నేకాంతారంబుపాలుజేతునోయిదైవమా! ఓహృదయేశ్వరీ!ఇప్పుడునలుండునీప్రాణంబునకనలుండయ్యెనుజుమీ!

ఉ॥ ఎందుమె లోకమందునరవిందదళాక్షనిబోలుసుందరిన్।
గందుమె స్వర్గమందుకసిగందునె కాంతలుసుందరాంగికిన్।
పొందెనె నన్నుబాసిపొలుపొందసురాళిని మోహమందుయా।
యిందునిభాస్యనేవిధినిమేగనుగొందునురాజ్యభ్రష్టనై॥

అయ్యో! ఇకముందునేమిగతికాబోవును. బంధుజనంబులగృహంబులకేగుదమన్న, యత్యంతావశ్యకమైనగృహంబుమాయత్తవారింటికన్న వేరొండులేదు.

చ॥ వనితనుగొన్నవేళనుయవారితవైభవసుప్రకాశినై।
వెనుకనుమామలత్తలటువెంటజనన్నిషధంబుజొచ్చినే।
ననువుగసర్వశూన్యముగ హా! నెటుబోదువిదర్భరాజ్యమే।
గనుగొనలేను: భాష్పములుకన్నులగప్పుచునుండనిత్తరిన్॥

హా॥ శంకరా! త్రిలోకవశంకరా! ఇంకనాకేమిగల్పించదలచితివి. ఎప్పగిదినయిననగుబాటుగాకుండనీ ప్రదేశంబువిడచికాననంబులకేజనెదము. ఎంతటిగతిపట్టినది.

శా॥ ప్రాతఃకాలవిభాతిభాస్వరితమద్రాజ్యంబు, గోల్పోయిదు।
ష్కాంతారాంతరజంతుదంతురితవత్సాలాళిలోపత్నికిక్।
వాతోద్ధూతభుజంగజంగమభయవ్రాతంబులుంగల్గె, హా॥
జ్యాతోద్ధూతవిశేషభూషణలసజ్జ్యోతుల్‌నలుంజేరునే॥

ఇంకనాపత్నితోగూడకాననంబునకుబోయెదను

[అనిపోవుచున్నాడు]

గద్య॥ఇది,శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావారరాకాసుధాకర, రాజబిరుదాంకిత,భుజంగరాయామాత్యపౌత్ర,హరితసగోత్రపవిత్ర,దుర్గామల్లికార్జునప్రసాదరావు,బహద్దర్, జమీన్‌వార్‌వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాద జనిత,కవితాధౌరేయ, భుజంగరాయ నామధేయ,బుధజనవిధేయప్రణీతంబయిన"నలనాటకంబు"న ద్వితీయాంకము.

సంపూర్ణము

శ్రీ

శ్రీ ర స్తు.

నలనాటకము.

తృతీయాంకము

రంగము:—మహారణ్యము.

[దమయంతియు, నలుడును ప్రవేశించుచున్నారు]

నలు—హృదయేశ్వరీ? ఇంద్రాదిదేవతలచే వెలుగొందుచున్నయా మందిరంబుననిన్నుగొన్నయానందంబునకునుసర్వరాజ్యంబునుజ్యూతంబునగోలుపోయి, సఖీమణితోడగూడ, కాననంబుననొందుచున్న దుఃఖంబునుసమంబుగనున్నయది.

గీ॥ కువలయంబునుగోల్పోవగుంద నేను।
తోటివారిలోనగుబాటుపాటిసేయ।
వనముజేరితినంచునువంతనొంద।
వనితశ్రమజెందుననిమదివగచుచుందు.

కాంతా! ఎంతవిచారించిననుఏమిగద్దు? అవస్యమనుభోక్తవ్యంకృతంకర్మశుభాశుభ మ్మనువచనానుసారంబునసుఖదుఃఖంబులనుభవింపకదీరదుగదా? దేవతాదర్శనంబైనను మనపాపకర్మంబెడబాపలేదాయెనుగా. సుందరీ!యీదురవస్థకుసహాయంబుగనిన్నీవిధంబునజూచుటయుగూడసమకూడినది.

క॥ కాంతాయాకలిబుట్టెను।
కాంతారముజేరగానె. కడురయమునసీ।

కాంతారమందుఁఫలముల।
గాంతును,నిచటుండుక్షణముకలగకభీతిఁ॥

అహాహా! ఎక్కడికనిబోనక్కరలేదు- సువర్ణఛాయులపక్షంబుగల యీపక్షులబట్టుకొనిభక్షింతము- ఈబట్టనెగరవేయుచున్నాను.

[అనిబట్టనెగరవేయుచున్నాడు]

[ఆపక్షులాబట్టనెత్తుకునిపోవుచున్నవి]

గీ॥ ధరణిపతి!నీదురాజ్యంబుధనముబలము।
గోలుపోఁజేసివస్త్రంబుగొంచుఁబోవ।
నిట్టిరూపంబులనుబూనిపట్టుకొనుచు।
బోవుయక్షులమోరాజ!పొలుపుమీఱ॥

నలు:—ఆహా-హావాక్యవిహీనంబులగుపక్షులుసయితమునాదురవస్థ నుతెలుపుచున్నవి- ఏమికాలమహిమ, ఎన్నిజన్మంబులజేసినపురాకృ తమీజన్మంబునఫలించినది.

ఉ॥ ఆశనిపీడనంబెకద ఆశనిపీడనమొందజేసెడిఁ।
వాసవిదర్శనంబెకదవాసవిదర్శనమొందజేసెడిఁ।
వేసవిభేదనంబెకదవేసవిభేదనమొందజేసెడిఁ।
ఆసుకళావినోదపతియాసకలావిముఖుండుగానిలఁ॥

ఎంతవిలపించిననుమనంబునదుఃఖంబుడుగకున్నదేమి:

ఉ॥ అకటా! జన్మమెత్తినదియాదిగసౌఖ్యమెఱుంగనిప్పుడే।
యెక్కడలేనిదుఃఖమదియేర్పడె, కాంతకుగూడబంచగా।
బొక్కుదుదుఃఖమున్నవినిపొగ్లగపార్వణవార్ధితీరునఁ।
పక్కలుపంచవేగొనెనుపంతముగాదురవస్థదేవతా॥

పాణిసఖీ! అతిసుకుమారురాలవైన నిన్నీయరణ్యంబునఁద్రిప్ప జాలను.

క॥ తొలకరిమెఱుపును నెఱుగవు।
కలికిరో! వెతవొందనెట్లుగాగనుగొందుఁ।
దలచగజీవన్మృతుడను।
పొలతిరో! పుట్టింటికడకుపొమ్మిదెవినుమీ॥

దమ—కన్నులనీరు పెట్టుకుని) ప్రాణేశ్వరా! మీరట్లానతీయనగునా? సతులకు పతులతోడిదుఃఖంబును ఖంబుగాని వేరొండు కాదు- అనవరతంబు సతినిగూడిన పురుషునికెల్ల దుఃఖంబులు నుల్లంబును గాసి పెట్టవు. చిన్ననాటనుండి మిమ్మె న్నుకునివరించినయన్నులమిన్ననగు నన్ని కాననంబునవిడనాడనగునా! కనికరంబించుకైనను గాన్పించదా? ఎన్నడైనన న్నెడబాయనెంచుకొంటిరా! కలనయినమిమ్మెడబాసి యొకనిముసంబైననిలువగలనా?

నలు—ప్రాణసఖీ? చింతింపకుము, నీవిచారంబుజూడ నాడెందంబ పరిమితమైనకొందలమొందుచున్నయది, ముమ్మాటికి ప్రాణంబులైనవిడుతును గాని ప్రాణసమానవైననిన్నువిడువజాలను.

[అని చేరదీసి మీద చెయి వేయుచున్నాడు]

హృదయేశ్వరీ? యీస్థలంబుధూసరంబై గానుపించుచున్నయది, గాననించుక దూరమునడచి జనరహితంబైన స్థానంబున నీరాత్రిగడువుదము.

[అనినడకనభినయించుచున్నారు]

దమ—ప్రాణనాధా! అష్టయిశ్వర్యంబుల జెలంగుమజ్జనకుండుండ తారునిర్జనభూములకరుగనేలః హాయిగ మత్పుట్టింటనుందము, రండు;

నలు—సఖీ! వినుము.

మ॥ మణిమాణిక్యరమాదిసంపదల చేఁ మంత్ర్యాదివర్గంబుచే।
ఘనతఁజెందిసమస్తబంధువ్రలకుఁ గఁ మోదముంజేసినా।
ధనసంపత్తులగోలుపోయితుదకుఁ దారిద్ర్యముఁ బొందియి।
ద్దినమచ్చోటికి నెట్లుపోవగలనే? దీనుండనై నెచ్చెలీ?॥

గానయచ్చటికినే రాను చితంబుకాదు! నెచ్చెలీ? యిచ్చటనేపరుందము.

[అనినలమహారాజుతొడపైతలయుంచుకునిదమయంతియుబరున్నారు,]

నలు—(తనలో) ఈయింతి పాంసులస్థమునపరుండి నిద్రించుచున్నయది పూర్వమీయింతికి మెలతల మెలవుతోనడుగు లొత్తగనిదురంగనకశిపుమునా తొడపై తలనిడుకొని నిద్రించుచున్న యిదిహా? దైవమాయ!

సీ॥ విరితోటలోఁజెలివిహరింపవలయునుకారునడవులనిట్లుజేరవలసె।
చిలుకకేకలచేతగలగిపారగఁబూచుపులులయార్పులకిట్లునిలువవలసె
దధ్యాన్నభోజ్యముల్దనకెంపుగనకుండి కాయగసురులనిట్లుమేయ
వలసె।
మెత్తనివిరిపాన్పులోఁద్రైడిచెలియిట్లుగట్టినేలలయందుమెట్టవలసె।
గీ॥ దీనయగుచునుయీయింతి తేజమెడరి।
కనకతేజంపుదేహంబుకటికనేల।
నావలనమోపికష్టములనుభవించు।
చుండగన్నులనేనెట్లుజూడగలను?॥

ఈలలనామణినీవిధంబుననెట్లుజూతును? చూడకనేనేమిచేయఁగల
ను, దైవమా! ఎన్నివిధంబులబరితపింపజేయుచుంటివి.
ఉ॥ కాంతనుచూడలేను. ఘనకాననమందునబాయలేనుమ।
త్స్వాంతమునిల్పలేను, నెఱజాణదలంచుచుగుందలేనువే।
దాంతముబూనలేను, వనితామణితోబలుకంగలేను, యే।
కాంతముగానెబోయెదనుగాదయమాలుచుపువ్వుబోడిపై॥
ఎట్టులైననీకాంతపడుసిక్కట్లులజూడలేను. ఈసుందరిచీరెలోసగం
బుజించుకొనినేగనుపించకుండబోయెదను-

దమ—(లేచి) ప్రాణేశ్వరా!

[అనినలుదిక్కులుచూచుచున్నది]

అయ్యో!నాప్రాణేశ్వరుండేమాయెను, హా!ప్రాణేశ్వరా. హా!
నిర్దయామయా? బాలననియైననుయోచించక, నేలనీవెతలబెట్టుచుం
టివి? చిన్ననాటనుండివన్నెకాడవని నామనంబుననెన్నుకొనిమ
హేంద్రాదులసన్నిధినివరించితిగాని నేనేమియపకారంబొనరించితి
ని-అతిమూర్ఖురాలనైననాయందునానీకీపగ.లోపంబులున్నగాపా
డినిసుమంతైనకనికరంబుగాంచవేమి? హా! హృదయేశ్వరా! స
త్యవాక్యధురంధరుండవనిసకలలోకంబులసంస్తుతింజెందుచుండినా
పాటిహీనబోటియెడలనానీపాటివింత? సకలైశ్వర్యయుతుండగు
నొకమహారాజుకడుపునబుట్టి, భూలోకచక్రవర్తియగునలచక్రవ

ర్తికినిల్లాలవైయిల్లువాకిలిలేకిటు వెతనొందనాయెనా? హా? పరమేశ్వరా! హా? చిన్మయరూపా? ఈపడతిప్రాణంబులెప్పుడుగొనిపోయెదవు? పలుబాధలబెట్టపడతికిప్రపంచంబుననిండాయువొసంగితివా?

పతులతోఁగూడియతులితంబుగసుఖంబులనుభవించుసతులకుగడునాయువొసంగక భర్తృవియోగజనితక్లేశంబనుభవించుచు కాననంబునగడుకష్టంబులందెడు నారులకు మేరలేని యాయువొసగుసీనలువకెంతయు తెలివిగనుపించదు. ఓసహకారాదివృక్షజాతంబులారా! నాసహకారుండసహాయుండై, యేజాలునకుబోయెనో యెఱుంగజేయరె! విరహిజనవిరోధులగుకోకిలలారా! నాకీయెడపతిగతినిదెలుపుటకై నపంతంబువహించెదరేమి? అయ్యో? పిల్లలారా! తొడలపైనిడుకొనికడుమోదమందుచుముద్దిడుకొను మీజనకుండడవిపాలైనదెఱుంగరా! మీలోనొకరినైననోమైనయాకమలవదనునికాననంబెడబాపజేయలేవామెనా? అన్నదమ్ములారా! ప్రేమాతిశయంబునబెంపబడినమీతోఁబుట్టువిప్పట్టునబడునికట్టులుజూడగారా। చెలియలారా! చెలిమినిబాదంబుమెలకువతోఁభూమిపైనిడకుండగాపాడికాననంబుపాలైనదెఱుంగరా? ఓజననీజనకులారా! ఘనంబగుకాననంబునతనయనుగనరారా! గర్భవాసంబయ్యనుకనికరంబింతైననుగనలేరా! నాచేనింతదనుకనుబోషింపబడిన దాసీజనంబులారా! మీప్రభురాలిట్లుగనట్టడవులపాలై వెతనొందుచున్నదెఱుంగరా? ఓబంధువర్గంబులారా? నిర్గమించనికాననమార్గంబులనీకాంతకుబంధువర్గంబునఁజూపరా? ఓశరభశార్దూలమృగేంద్రులారా? మీరైనను మీకుక్షిలోదించుకొనరా? వాపీకూపతటాకమహానదులారా? పాపురాలనిక్షోపంబువహించినీపాపినపహరింపరా? ఓనలరాజా! ఎంతదిగులొందినను చెట్టపట్టైననుచేరవేమి? నాథా! ఆపత్తునొందియలవిలేనిదుఃఖంబనుభవించుచున్నసమయంబున బరిహాసంబులనిదలంచుచుంటివా? ఏపొదనుండియోబయలుదేరినన్నుకాపాడరాదా! అబ్బబ్బా ఏమి? కాలకూటవిషపూరితంబైననీనాగేంద్రంబు నాకాలుగరచుచున్నయది-దైవమా? నన్నిందుండివిముక్తిజేయుమహాపురుషుండెందునలేడుగాబోలును. ఓవనదేవ

తలారా? ఆవన్నెకానికొఱకై వనంబున వెదకుచు సర్పదష్టురాలైన వనితనుగాపాడరేమి! హా? లింగా? ధరితభూషితకురంగా? నా యంగంబుగరచినభుజంగంబునునివేలగనుంగొనవురా? హా! గోపాలబాలా! ఈబాలపైనేలజాలిరాకున్నయది-

[కిరాతుడుప్రవేశించుచున్నాడు]

రా—(తనలో) ఆహా? ఏమీనిశాకరభయంకరంబైననీకాంతారంబునవర్ధరాత్రంబున నేదియోయొక యింతిధ్వనివినవచ్చుచున్నయది. సర్పదష్టురాలై. సర్వేశ్వరునిప్రార్థించుచున్నట్టువినవచ్చుచున్నయది- ఆయింతికడకుబోయియాబాధగాంచెదను.

[అనిదగ్గిరకుపోవుచున్నాడు]

(ప్రకాశముగా) సుందరీ! యీబాధకుడెందముననిసుమంతైనగుందవలదు- యీక్షణంబుననీపామునునరికెదను-

[అనిపామునునరకుచున్నాడు]

దమ—అన్నా! నన్నురక్షింపనేతెంచినదైవంబవెగానివేరుకాదు.

కిరా—(తనలో) ఈసుందరిరూపలావణ్యంబెన్నగలమన్నమాటయు సత్యంబు, ఆహా? మధురాధరినినొక్కసారిగలసిన యీమానవజన్మంబెడబాసిదేవత్వంబునొందగలను. బింబమునుబోలుయధరోష్ఠంబును, చకోరగకోశేరేసినట్టువెలుంగుముక్కుటెక్కును, చంద్రారవిందంబులనందంబునగెల్చు ముఖబింబంబును, అళిబారులకలకజనింపజేయదగునీముంగురులును, కల్వరేకులగాసిచేయదగునీకన్నులును, బంగరుకుండలతోబంతమాడదగు నీపడతిగుబ్బలసం జూడనామనంబుఘనంబగుమరుబారిబడినీవనంబుననేగూ[illegible] బొందుచున్నయవి. అబ్బా, మన్మధతాపంబతిక్రమించుచు[illegible]ది. (ప్రకాశముగా) సుందరీ? ఇట్టిసుందరాకారంబునుసృజించనాయజుండెంతశ్రమనొందెనోగదా! నీయధరామృతంబానియింతదనుక నీతోననంగుసంగరంబునబెనంగినమహాపురుషుండెవ్వరు? అతనివెన్నిజన్మంబులజేసినసుకృతంబీ నన్నుతాంగినిజెందజేసెనో? ఆతండీసరసిజాక్షినినెడబాసియెట్టులబ్రాణంబులుచేబట్టియుండెనో!

దమ—అన్నా! విదర్భదేశాధీశుండగుభీమరాజుకుమార్తెను.

కిరా—కాంతా! నీజన్మవృత్తాంతంబడుగలేదు. నీభర్తపేరేమి

దమ—అన్నా! నిషధాధీశుండగు—

[అనికన్నులనీరువెట్టుకొనియేడ్చుచున్నది]

కిరా—(తనలో) ఈమెపతిశబ్దోచ్చారణంబుచేతనే వెతనొందుటం జూడపతియందనురాగంబులేనట్టుతోచుచున్నయది- ఇదియెమదీయడెందంబునగొంతయానందంబునొసంగుచున్నయది-
(ప్రకాశముగా) తరుణీ? నీకాంతుని పేరునిసుమంతవచింపుమన్న నింతగావెతనొందుచుంటివేమి? ఆయనకునునీకునువిరోధముసంభవించినదా?

దమ—నాయనా! అట్లుగాదు నాభర్తపేరునలుండు శత్రుకాననదవానలుండు, నిషధాధీశుండు దైవవశంబునపుష్కరుండనురాజుతోజూదమాడిసామ్రాజ్యంబుగోల్పోయి పతిసతులమిద్దరమీకాననంబుజేరితిమి. పిమ్మటనాపతినాగతిదలంచుకొని వెతనొందినొంది, ఓపొలతిరో? యీగతిదుఃఖంబులనుభవింపలేవు, పుట్టింటికిపొమ్మనిచెప్పెను- అంతనేనతనిపాదంబులబడియేడ్వ, పడతీ? నిన్నెడబాయనని పలుబాసలుచేసి నేనిద్రించుచున్న సమయంబుననన్నెడబాసిపోయెను- నాకాంతునినెచ్చోనయినను గాంచలేదుగద?

కిరా—లలనామణీ! అన్నిబాసలుచేసినకాంతుండు నిన్నీకాననంబుననెడబాసిపోడు. సింహ, వ్యాఘ్ర, మదేభశరభంబులచే వెలుగొందుచున్ననీయరణ్యంబుననేజంతుగొంతునబడెనో-

దమ—హా? ప్రాణేశ్వరా! మిమ్మెనాసించుకొనియున్న నన్నెడబాసి మిమ్మేల నాక్రూరజంతువులుగొనిపోవలెను? సకలదేశాధీశులుగప్పంబులిడగైకొనునీమహాపురుషుండు కాననముపాలాయెనా? దైవమా! హా? ప్రాణేశ్వరా! ఆమృత్యువుగొనిపోవుసమయంబుననాయిక్కట్టులకై మీరకుడనెంతగుందితిరోగదా? ఆమృగంబునకునన్నాహారంబిడిమీప్రాణంబులురక్షించుకొనరైతిరేమి? ఓసింహ, వ్యాఘ్రాదిమృగంబులారా! నాపతినిగొన్నట్టులననుంగొనిపోదంసతులగూర్చరే?

కిరా—(తనలో) ఈచెలియయాకాంతుండీకాంతారంబునగడతేరెనేమోయనగడు వెతనొందుచున్నదేమికారణంబో! పతికైప్రాణంబువిడుచునంతటిపతివ్రతయా! తేనుప్రాణంబులువిడుతుననుటయేకా

సెవిడువకున్నయది- లోకార్థంబునకై వగచినది- ఈదురవస్తసమయంబుననన్నుపరిణయంబుగమ్మ న్ననేచునునో? అనుటకేమివరించుటోవరించకపోవుటో రెండుసంగతులున్నవి-నన్నువరుసగానివరుసలచేబిలచినది- నాయందనురాగంబులేదేమో? అట్లనుకొననేల! నాయనా! అన్నా! అనుపిలుపు నాయభిప్రాయంబుగనుగొనుటకేమో!

(ప్రకాశముగా) కాంతా! ఈదుర్గమంబైనకాంతారంబునకాంతునిగానలేవు. నాచెంతజేరునెడనింతటినుండి దాసుండనై మెలంగెదను- భాగ్యభోగ్యంబులన్ననో నీసమయంబునఁబట్టి యాతండును నేనునుసమంబే? ఇంకనీమనంబునంగల సంశయంబెద్దియో నెఱింగింపుము.

దమ—నాయనా! పలువిధంబులతనయన నివచించుచున్నసన్నీకాననంబునముట్టనగునా! తనయనుముట్టు తండ్రులెందైననుగలరా! తలవగూడనితలపులదలపనగునా! పతివియోగంబునకై పలువిధంబుల వెతనొందుచున్ననన్నుబట్టనగునా! గాననట్టులనూహింపకుము.

కిరా—ప్రాణేశ్వరీ! నీసుందరాకారంబునుజూచిననామనంబుఘనంబుగననంగుబారింబడుచున్నయది నాకిల్లాలవై నాయుల్లంబుజల్లవరుపుము.

దమ—పతియెదప్ప వేరుగతియని మదినెన్నడునుతలంపలేదు ఈగతివెతబెట్టుటకంటె నీకత్తిచె నామెడతెగనరుకుము.

[అనికంఠముచాపుచున్నయది]

కిరా—ఘోరాకారుండైమండిపడునామదనునిచేజచ్చుటకంటెనీచేజచ్చుటమేలు. గాననీకత్తిచే నాకంఠమునరుకుము.

[అనికత్తిక్రిందపారవైచుచున్నాడు]

దమ—నాయనా! పట్టరానిపట్టుబట్టనగునా! నన్నిప్పట్టునవిడిచిపెట్టుము, ఇదెనీపాదంబులకుమ్రొక్కుచున్నాను.

కిరా—ప్రాణసఖీ! ప్రాణంబులనైనబాయగలనుగాని, నిన్నిప్పట్టునఁ నెడబాయలేను, నిన్నుబలవంతంబునగలసెదను.

దమ—హా! దైవమా! ఇంచుకైనమనంబునకినుకవహించకసామ్రా

జ్యమునుగోల్పోజేసి, తుదకుపతిసతులగూడ నెడదాపుజేసి సంప త్తులనడవిపాలుజేసి, చివరకుపాతివ్రత్యభంగముగూడ జేయుచుం టివా? హా? యదునందనా? ఆబాలగోపాలపర్యంతమీబాల, ప తివ్రతయనుకొనుచుండ, నీపాపునకీబుద్ధియేలపొడమవలెను. ఓపీ తహింసాత్రా! మనోవాకాయకర్మలచేతనుపతివ్రతనైనయెడనీ పాపునిగాల్చినాపాతివ్రత్యంబునిల్పవేడుచుంటిని.

[అనకిరాతుడుక్రిందబడిభస్మమగుచున్నాడు]

దమ—ఈపాపిఁభస్మీభూతంబుజేయుటపాపంబైనను, నాపాతివ్ర త్యంబునిల్పుకొంటిని, ఇకనేముందుబోయెదను.

[అనినడచుచున్నయది]

[హృద్గాత్రుడు—సుపర్వకుడను యిద్దరుఋషీశ్వరులు ప్రవేశిం చుచున్నారు]

హృద్గా—సుపర్వకా! ఈయాశ్రమంబుపూర్వయాశ్రమంబుకన్నబహు యుపయుక్తంబుగదోచుచున్నయది-ఇచ్చటివృక్షంబులుసంపూర్ణఫ లభరితంబులై వెలుంగుచున్నవి. ఈతటాకంబునస్నానానుష్ఠానయో గ్యంబులగుసలిలంబులునిండుగనున్నయవి ఈవృక్షమూలములదపం బుజేసికొనుచు ఫలంబులభక్షించెదము.

సుప—హృద్గాత్రా! ఈయరణ్యంబులోకంబునగలయరణ్యంబులకన్న చెలువుచేవెలుగుచున్నయది- ఘాతుకమృగబాహ్యంబై యుంచుక నరసంచారంబుగూడగల్గియున్నయది. అనన్యసాధారణలావణ్య పుంజంబుగలమెవ్వతెయోకంజదళాక్షియిటవచ్చుచున్నది.

[అనియిద్దరునుచూచుచున్నారు]

[దమయంతిప్రవేసించుచున్నది]

దమ—(తనలో) ఓహోహో? నాపూర్వజన్మపుణ్యంబేమనవచ్చును? వీరలయాకారంబుజూడమహాపుణ్యులనితోచుచున్నయది. నాయా పదలిప్పట్టునగట్టెక్కినవి.

(ప్రకాశముగా) ఓమహాఋషులారా! ఇదెవందనముగైకొండు.

[అనిచేతులుమోడ్చుచున్నది]

ఋషీ—తరుణీ! నీవందనంబులుగైకొంటిమి.

[అనికన్నులుమూసికొనితెఱచి]

నీయవస్థనంతయుమాతపః ప్రభావంబునగ్రహించినారము

చ॥ తరుణి! నలుండునీపతి, విదర్భమహీపతినీదుతండ్రినీ।
వరుడిలజూదమందు పెరవారలచేతజితుండుగాగమీ।
రిరువురుపొట్టబోసికొననిట్టులుకాననమందుజేరనీ।
వరుఁడెడబాసిపోవెతలపాలయిపిమ్మటమమ్మగాంచితౌ॥

మరియు,

క॥ కాంతరో! చింతనునొందకు।
కాంతుడుసేమంబనీవుగాంతువువానినిఁ।
సంతసముమీరబొమ్మిక॥
వంతలునెడబాయునిన్నువారిజనేత్రీ!॥

[అనియదృశ్యులగుచున్నారు]

దమ—వీరిదర్శనముఁగననాజన్మంబుపవిత్రంబైనది- నాపతినిగూడగల
ననియానుమతులువచించువాక్యంబులనాలోకింప నాపతిసేమంబు
గనున్నట్టులదెలియవచ్చుచున్నది- నేబోయెదను.

[అనిపోవుచున్నది]

[ఒకబిడారుయెదురుగావచ్చుచున్నది]

శుచి—మిత్రులారా! మనచేదిపురంబునకుబోవుమార్గంబవక్రమంబుగ
నున్నదో! లేదోచూడుడు'అదుగోదీనురాలైయెవతెయోయొంటిగ
వచ్చుచున్నయది.

దమ—(ప్రవేశించి) అన్నలారా! పతివియోగినైనీకాననంబున బలు
పాట్లబడుచు నొకకిరాతునిచే—

[అనియేడ్చుచున్నయది]

శుచి—అమ్మా! ఏలయేడ్చెదవు! ధైర్యంబుదెచ్చుకొనిచెప్పుము.

దమ—మోహింపబడినాపాతివ్రత్యప్రభావంబునదగ్ధంబుజేసితిని.

శుచి—మంచిపనిజరిగినది. పిమ్మట.

దమ—ఋషిద్వంద్వముఁగాంచి వారిచేనాపతిసేమంబెరింగితిని, నా
యందుసదయహృదయులై యేదియోయొకపల్లెజేర్చుడు.

శుచి—అమ్మా! ఈమార్గంబుచేదిపురంబునకుంబోవును. మాతోడరా
నారాజమాతకునప్పగింతుము

దమ—మంచిది. అట్లనేజేయుడు. [అనిఅందరునిష్క్రమించుచున్నారు]

గద్య॥ ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావార రాకాసుధాకర, రాజబిరుదాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హరితసగోత్రపవిత్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్ దాన్ వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాదజనిత, కవితాధౌరేయ, భుజంగరాయనామధేయ, బుధజనవిధేయప్రణీతంబయిన "నలనాటకంబు" నతృతీయాంకము.

సంపూర్ణము

శ్రీ.

శ్రీ ర స్తు.

నలనాటకము.

చతుర్థాంకము.

రంగము—చేదిపురము.

[రాజమాతయు, ఆయమకూతురు సునందయు, పరిచారికయు ప్రవేశించుచున్నారు.]

సునం—అమ్మా! సుమతీ! మనచిన్నమ్మకూతురగుదమయంతి సామ్రాజ్యంబుగోల్పోవ, పతితోగూడ గాననంబులజేరెనట, ఆయమయెక్కడసురక్షితంబుగనున్నదో యెఱుంగము.

సుమ—అమ్మాయి! సునందా! ఆయింతికై నామనంబు ఘనంబగుకినుకనుబడయుచున్నది. ఆసుదతికిగలనమ్రతయు, బంధువాత్సల్యము నెన్ననలవికాదు. నిగర్వచూడామణియనుశబ్దంబామెయందె ప్రవర్తిలును.

సునం—ఆకాంతయొక్కతెయేనా? యట్టిది? పాపమానలమహారాజంతటిసత్యవంతుడును, వినయవిధేయ సంపన్నుండును, భూతలంబునగలడా? తపోవిఘ్నంబునొంది భూతలంబునజన్మించిన తాపసోత్తముండనియెంచెదనుగాని వేరుగాదు.

సుమ—అమ్మా! నేనొక్కవాక్యంబుజెప్పెదవినుము. ఎంతటివారికైన

ను కర్మఫలంబననుభవింపకదప్పదుగదా! అమ్మా! విలాసవైఖరులల చ్చిని ముచ్చటించుచు, యర్ధవస్త్రయై యేకవేణిని ధరించి యెవ్వతెయో కార్శ్యావస్థను జెంది యిటవచ్చుచున్నది. ఆకాంతయందు నా యంతరంగంబున నింతింతనరాని స్నేహంబు గలుగుచున్నది. మన పరిచారికచే నాసుందరినీమందిరంబునకు దోడితెప్పించెదను.

సునం—అమ్మా! యేదియాకాంత! నేనును చూచెదను.

[అని లేచి చూచుచున్నది]

ఈసుందరి నిశ్చయంబుగ మనమందిరంబుననుండదగినదే.

సుమ—నిపుణికా! అదెయీశాన్యభాగంబుననుండి మలినవస్త్రంబు దాల్చి వచ్చుమానినిని టకు దోడ్తెమ్ము.

[అని వ్రేలితో దమయంతిని జూపుచున్నది]

నిపు—అమ్మా! తోడితెత్తును.

(అనిపోయి, తిరిగివచ్చి)

ఆసుందరి మీమందిరంబునకు వచ్చినది.

సుమ—అమ్మా! ఇటరమ్ము. అతివిలాసవంతురాలవై మలినవస్త్రంబు దాల్చి, మనంబున గుందుచు గ్రుమ్మరుటకు గారణంబేమి?

దమ—అమ్మా! శత్రుజనపరాజితుండుగాని నాపతి జూదంబున జితుండై, సామ్రాజ్యంబు గోల్పోవ పతిసతులమిద్దర మొకచో గాననంబున బరుండి పతిచే నెడబాయబడి దైవవశంబున నీదేశంబునకు వచ్చుచునున్న నన్నినిన్నటిసాయంకాలంబున నొకతటాకపుగట్టున పరుంటిమి

సుమ—అమ్మా! అబలవైన నీకెంతటియాపత్తులు సంభవించెను? పిమ్మట

దమ—అర్ధరాత్రంబున గజయూధంబు లలవిగాని దప్పిగొని యప్పగిదిన చ్చటికి వచ్చి యాబిడారునకొందరిన్ జంపెను.

సుమ—అమ్మా! నీవిచారంబు జూడ నాబిడ్డకు సంభవించిన యాపత్తుగా దలంచుచుంటిని.

దమ—కాగలకొమ్మలలాగివేసి యెండుకొమ్మకు మెండుగ నీరుబోసినట్టు మరణాసక్తనైన నన్నువిడనాడి యాభగవంతుండు వారిన్ జంపెను.

[అని యేడ్చుచున్నది.]

సుమ—అమ్మా! నీదుఃఖంబు గన నామనంబలవిలేని దవానలంబున కాలయంబైనది. నామందిరంబున నానందంబుగ నుండుము. నీకు భయం

బించుకైననులేదు. నీభర్త నారయబ్రాహ్మణోత్తముల బంతును

దమ—అమ్మా! నీకడనుండుటకు సందియంబేమియులేదు. నీవు నాకు తల్లివంటిదానవు. నేగోరుకోరికెలనంగీకరించిననీయొద్దనుండుదును.

సుమ—అమ్మా! నీకోరికెలవచింపుము.

దమ—ఉచ్ఛిష్టంబుగుడువనొల్ల, పదధావనముసేయను. పరపురుషులతోబలుకను. నాభర్తనన్వేషించు బ్రాహ్మణులతోమాత్రము పలుకుదు. స్త్రీలకుపుష్పగుచ్ఛంబులగుచ్చి నలంకరించుచుందును. ఈ సంగతులనుమూలమవ్యనేని యుందును లేనిచోలేచిపోదును.

సుమ—అమ్మా! నీయిచ్చవచ్చినట్టిచోటనుండుము.

దమ—(తనలో) దైవమా! ఎంతసదుపాయంబుదొరకినను మనంబున జింతదొలంచవైతివిగా! మదీయహృదయాంతరంగుండైన నాకాంతుండేకాంతారంబునగా నిల్లుచున్నవాడో నాగతికై మనంబుననెంత గుందుచుండెనో దైవమా! పతినొకమారుచూపిప్రాణంబులు గొంపోవేమి? నానైశ్వర్యంబునకేపాటియును సాటిరానియీబోటుల కడనీచవృత్తిననుభవించవలసివచ్చెనుగా! ఎంతటివారికైనను కర్మ ఫలంబుతప్పదుగదా!

[సుదేవుడుప్రవేశించుచున్నాడు]

సుదే—(తనలో) నలదమయంతులిచ్చోటనుండిరో గనకుంటినిగదా!

ఉ॥ ఎన్నొవిదేశముల్ జనియునేగనకుంటిని భూప్రభుండువా।
రున్నస్థలంబెరింగినమహోన్నతసంపదలిత్తునిశ్చయం।
బన్నవినన్ముదంబొదవె; నప్పుడులేమిదొలంగునంచునా।
కున్నముదంబుపోయెడి, నహో! నలునింతిలొగానకిత్తరిన్॥

మహావైభవంబనుభవించినయీమహారాజును దమయంతియుతగు వారిలో నిది యగుబాటని నగుబడకుండనీచవృత్తినొందుదురనియోచించెదను.

క॥ కాంతాపతులొక్కెడనా।
కాంతారముబాసి యొరులకంటఁబడర।
త్స్వాంతములుచిన్నవోనని।
కాంతునొకహీనవృత్తిగాలోచితులై॥

పాపమానలమహారాజుధర్మంబును సత్యంబునునమ్రతయునెచ్చట

నైనగలవా! పూర్వ మొకసారి

గీ॥ దేవ! యాశ్రితుడనటంచు దెల్పగానె।
కరుణచిత్తంబునందునగలిగిమిగుల।
కనకమొసగెగుటుంబపుకరువుదీర।
నేటికతడిడ్డయన్నమేనిశ్చయముగ॥

అట్టిసుగుణస్వాంతున్ భార్యతోనిచ్చటగనుగొందునేమో? అంతటి భాగ్యంబీనిర్భాగ్యునకుంబోసగదు పుణ్యాహవాచనంబునకుబోవు బ్రాహ్మణులతోలోనికిబోయెదను.

[అనిపోవుచున్నాడు]

ఈమందిరంబు సకలజనవినోదంబై, సిరికిరవై, ప్రకాశించుచున్నది.

ఉ॥ ఇక్కడిచిత్రవస్తువులునిక్కడిరత్నపుభిత్తికంబులు।
న్నిక్కడిముత్యజాలరులునిక్కడజెక్కినముద్దుబొమ్మలు।
న్నిక్కడిమేలుపందిరులునిక్కడిచక్కదనంపుటద్దము।
లెక్కడగాంతునెక్కడుగనిక్కడజకకవెలుంగుచుండగన్॥

[అనికొంచెములోనికిబోయి]

ఓహో! ఇక్కడస్త్రీజనంబుకూర్చుండియున్నది; జాగ్రతవహించి పోవలెను.

[అనినిళ్ళగోచిసవరించి జుట్టుముడివేసుకొనుచున్నాడు]

[తననుజూచుకుని] నాయాకారంబు మర్యాదకులోపంబుగలేదుగద!

[ఇంకనేబోయెదననిపోవుచున్నాడు]

సునం—అమ్మా! అత్యంతవినయవిధేయతతో గడగడవడకుచు నిట కొకబ్రాహ్మణుండువచ్చుచున్నాడు.

సుమ—విప్రవర్యా! లోనికరండు. నమస్కారము.

[అని లేచినమస్కరించుచున్నది]

సుదే—అమ్మా! నీకుశుభమగుగాక!

సుమ—దేవా! ఈపీఠంబునగూరుచుండుడు.

[అని వేలితో జూపుచున్నది.]

సుదే—[కూర్చుండియుండరి స్త్రీలను చూచుచున్నాడు]

(తనలో) ధూమజాలావృతంబైన యగ్నిప్రభయుంబోలి భూరి భాగంబున సూక్ష్మలక్షణంబువిచ్చిన్నంబై జూపట్టుచున్నయది. ఈ కన్నియ దమయంతిగాదుగద! పాపుట్యులగు నీసతిపతులెడబాయుటకు గారణంబేమియో? ఈయువిదను నిక్కట్టులతండు గనలేక చేదిపురపారిత్యమున విడనాడెంగాబోలు, ఈకాంతను దమయంతియని గ్రహించినట్టుల విదర్భాధీశుక్షేమంబెఱింగించెదను.

(ప్రకాశముగా) ఓచెలియా!

చ॥ తరుణి! విలాపముక్ గనివిదర్భమహీశ ఁమిమ్ము గాంచవా।
బరగునబ్రాహ్మణోత్తములబంపెను గానకలోర్విన్నారయ।
న్నరసివిశేషదేశములయందు నమిమ్ములగాంచలేకనా।
పరమపవిత్రతక్ నిచటపంకజనేత్రిరో! నిన్ను గాంచితిక్॥

దమ—[ఆపలుకులువిని కన్నీరువెట్టుచు నేడ్చుచున్నది]

సుదే—(తనలో) ఆహాహా! ఈకాంత దమయంతియేకదా ఏమి నాపుణ్యంబు?

(ప్రకాశముగా) అమ్మా! చింతిల్లకు.

దమ—నాయనా! నిన్ను గాంచినతోడనే యానవాలుపట్టితిని గాని నే నిట్టియవస్థచే నెఱింగింపలేనైతిని.

సుదే—అమ్మా! వినుము.

క॥ జననీజనకులునినువిన।
గను మోదంబింతయంచు గనుగొనవశమే?
ఘనముగగట్నములిత్తురు।
వనితా! గొనిపోవ నాకువారలకడకున్॥

దమ—నాయనా! జీవన్మృతురాలనగునన్ను గొనిపోయిననేమి మానిననేమి? మత్ప్రాణేశుండగునలుండు నేనిద్రించుసమయంబున నన్ను మోసపుచ్చెను.

సుదే—అయ్యో! నీపతియున్నతావెఱుంగవుగా! ఎంతవిచారము.

దమ—నాయనా! నామాతాపితృలునుబిడ్డలును సోదరులును, బంధువర్గంబును సేమంబేగదా!

సుదే—వారందరును సేమంబేగాని మిమ్మునుగననివంత చేనెంతయుసం తాపించుచుండిరి.

సుమ—భూసురోత్తమా! ఈయింతి యెవ్వతె! యీమె పేరేమి, ఈమె నెట్లుగ్రహించితిరి.

ఉ॥ కాంతవిదర్భరాజసుత గాగనుగొంటిని మోమునందుదా।
నెంతో వికాసమొందుచును నింతికి గద్దొకమచ్చ గాంచిము।
త్స్వాంతములో దలంచె వనితామణి తా దమయంతియంచులో
కాంతరవర్తియైనభువికాంతయనందగునింత నెంతయున్।

సుమ—అమ్మా! ఏమి దమయంతవే నా?

[అనికవుగలించుకొనుచున్నది.]

మీయమ్మయును నేను నొక రాజుకడుపున బుట్టి యామె భీమసేనున కింతియాయెను నేను వీరసేనునకింతి నైతిని, ఇచ్చట కొన్ని దినంబులుం చకుండ బంపజాలను.

[అని యేడ్చుచున్నది.]

దమ—అమ్మా! నన్ను త్వంతాదరంబున జూచితివి.

సుదే—అమ్మా, సుమతీ:

క॥ దేవిదమయంతి దోకొని తేజమలర।
బోయెదను గాక, నింక నేఁబొందుగాను।
తల్లిదండ్రులునీమెకై తల్లడమును।
బొందుచుందురు మదిదిగులొందగాను॥

అమ్మా! దమయంతీ! శైనంబుగమ్ము పోదము.

దమ—నాయనా! అట్లనే జేయుము.

సుమ—అమ్మా! నిన్నెడబాసి యెట్లోర్వగలను.

[అనికన్నీళ్ళు పెట్టుకొనుచున్నది.]

దమ—అమ్మా! పోయెదను.

[అనియందరునిష్క్రమించుచున్నారు.]

గద్య॥ ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావారరాకాసుధాకర, రా
జవిరాజాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హరితసగోత్రపవి
త్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్
దార్వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాద
జనిత, కవితాధౌరేయ, భుజంగరాయ
నామధేయ, బుధజనవిధేయప్ర
ణీతంబైన "నలనాట
కంబు"న చతు
ర్థాంక
ము.
సంపూర్ణము
శ్రీ.

శ్రీ ర స్తు.

న ల నా ట క ము.

పంచమాంకము.

రంగము— అయోధ్యాపురము.

[ఋతుపర్ణుడును, అతనిమంత్రియైన విశ్వావసుయును ప్రవేశించు చున్నారు]

ఋతు...విశ్వావసా! పూర్వజన్మకృతంబైన సుకృతదుష్కృతంబులు రెంటిని నెంతమహానుభావుడైన దప్పక నెప్పగిదినైన ననుభవించకదీరదుగదా?

ఉ॥ నిర్మలుడన్న నైషధుడు నేడిలరాజ్యముగోలుపోయి దా।
గర్మవశంబునన్ తుదకు గాననమందువసించనాయె; నీ।
కర్మకు హేతువాకలియు గామది నెంతు; దయార్ద్రభావమున్।
జర్మధరుండు బూనకవిచారమునొందగ జేసె నైషధున్॥

అదియునుగాక నాతనిసుగుణసంపద్విషంబులెన్న నాపన్నగశ్రేష్టునకైన నలవికాదు.

చ॥ కలనదలంచ లేదుబలుకన్ననృతంబిసుమంతయైననే దా।
గులుకగలేదుసంపదలగొంచుచు సుల్వరియింగపవానినిన్।
గలికికిదూతగమ్మనగ గాదనలేదు; స్వకీయతేజమున్।
దెలుపగలేదుపుణ్యుడయి తేజరిలెన్ ప్రభుబోడిగూడుచున్।

అట్టిసత్యవాక్యధురంధరుం డనవరతంబతిగౌరవంబున గౌరవించుచున్న నకాంతనాకాంతారమునందుజూచి యెంతవిలపించెనోగదా!

క॥ పదమిడనడరెదుచెలియటు।
పదునగుసీలలందుతనదుపదములునిడదా।
నెదలోగనుగొనికినుకను।
పడెపడెదలపోసియెంతపడెనోవెతలన్॥

విశ్వా—రాజా! నేవిన్నచిన్నవిన్నపంబొకటియాలింపుఁడు.

చ॥ తనవిభవంబుబ్యాతమునచాయలకోటువడన్వనంబునన్।
గనుగొనలేకసుందరిని, గన్నులబాష్పములూరుచుండయా।
వనితనుబాసిపో, జెలియపారవిచారమునొందిచేదికిన్।
జని, తుదకున్విదర్భగనె, సాధ్విపతిన్దలంచుచున్నెదన్॥

ఋతు—అయ్యో! యేమీ! ఆనలమహారాజాకాంతనకాంతారంబున నెడబాయ, యీకాంతధీరస్వాంతయై, ఘాతుకజంతుగొంతులం బడకవిదర్భాపురంబుజేరెనుగా! క్రూరస్వాంతుండైనభగవంతుం డీమేలు జేయదలంచెనా! యేమీ? కాలమహిమ.

ఉ॥ సంపదలన్నిబాపి, వనిసారిససేత్రనువంటిబాయగా।
తెంపువహింపజేసి, సుదతీమణినకడనొకపెట్టునన్।
ముంపివిచారమందునవిమోహముజేసినదైవమాయ, యే।
కొంపతఃణంబులోనణపగోరినజాలదెజేయగాప్రభన్॥

గానమనమైశ్వర్యంబులునూ నట్టివేసుమీ?

[నలుడు, బాహుకుండను నామంబుతో మందిరద్వారంబునకు వచ్చుచున్నాడు]

(తనలో)

చ॥ సకలధనంబునోడితినిసత్సతిగాననమందుబాసితిన్।
నికరభుజంగదష్టునయినిల్చితిగుజ్జగురూపమూనినే।
నికనొకభూపతిన్గొలువనేగవలెన్గదదైవమాయ, యీ।
ప్రకటవిచారముల్గనుచుప్రాణముఎట్లువహింతునకటా॥

ఇంతదనుకనునాకై యెంతయోపరితపించుచున్నయీమహారాజుకడ సేవకావృత్తినుండుటకు నాహృదయంబును నాకరోటకుసి యాజ్ఞయు గూడసమకూడెనవి. గాని నాకాంతాలలామయగు నాదమ

యింతినికాంతారంబున నెడబాసిన సంగతిస్మరణకువచ్చి మదీయ హృదయాంతరంగం బెంతయో చింతాక్రాంతం బగుచున్నది. ఓ పీనపయోధరీ! ఓమధురాధరీ! నీయధమాధముండడవిలో నెడబాయ యమ్మైపోతివి.

మ॥ అకటా మత్సతి కానలో నెవతెకాహారంబుగా నాయెనో।
ప్రకటంబౌనదులందునన్ దలచుచున్ ప్రాణంబులన్ బాసెనో।
యకలంకస్థితిబంధులోగిళులలో నావేళ నేజేరెనో।
సకలంబంచు నెఱింగి నేనడవిలో సాధ్వీమణిన్ బాసితిన్॥

ఓకఠినహృదయమా! బాలనడవిలో గోలపాలు జేయఁగూడదని యెఱుంగవా! ఇంద్రాదులముందర నీయందాధిక్యమిడి వరించినందుకుగదా యీమేలు? ఈకాఠిన్యంబున కామహోద్దండగదోద్దండుండగు దండధరుండు జంకాడడా? ఏమేమీ? యీమొండితనము.

క॥ ఎంతయొ కఠినుఁడ మూర్ఖుఁడ।
సంతతస్త్రీఘాతకుండ స్వామిద్రోహం।
బెంతయు జేసితి లేనిచో।
కాంతను నెడబాయగలనె కాంతారమునన్॥

అస్సీ! యెంతయదృష్టహీనుడను. ఆదుఃఖావేశసమయంబున నాయింతిని స్పష్టంబుగ గన్నులనైన గాంచనైతిని. ఓసుందరీ! నీయాకారంబు నాహృదయంబున ప్రాకారంబుగట్టినది.

చ॥ కలికిరో! నీదుముద్దుపలుకా! చిలుకా! ములుకా! గళంబనన్।
మలినవిహీనమైనదరమా! తరమా! నెఱియారు నెన్న; చీ।
మలగము లెన్నియైన సమమా! సుమమా! కమలాక్షి తావియా।
కలకలనవ్వు మోము నెలగాదుగదానిలయందు నెన్నగన్॥

ఆసుందరిని మదీయహృదయారవిందంబు జల్లవడ తలఁపులం దేలి నేమతిగలంగివిరతినై సతి నెడబాసినప్పుడాగతిస్మరణకు రాదాయెను.

చ॥ ఎవతె శరీరసంస్పర్శ యీతనికిచ్చెనమంద మోదము;
న్నెవతెకుచాగ్రఖేలనము యీతని మైపులకింపజేసెనో!
ఎవతె ప్రియోక్తులీ చెవులకింపుగ సొంపువహించియుండెనా।
యువతికి గన్నుదూరమయియుందు నె నిల్పుచు ప్రాణవాయువున్॥

తరుణీ! పరిణయంబుగా తున్నతరిని కరుణించమని పరిపరివిధములబరిత

పించినదానవరేణ్యమందతిదైన్యతనుబొంది నాథానాథాయటంచు నన్నుదలచియెంత వెతనొందితివోగదా! నీయనురాగజనితంబైనదుష్కృతంబట్టులబాధించెనుగాని, బాలయనిదలపక కాననంబున గోలపాలుజేసినవానికై వగపేల? పతులుపోయినసతులెందైనను లేరా! అయ్యయ్యో! ప్రస్తుతావస్థను మరచిపోయి నాయింతికై పరితపించుచుంటిని. సదయహృదయుండైనయీ ఋతుపర్ణుకడ సేవకావృత్తి జేయబోయెదను. అయ్యో? సేవకశబ్దోచ్చారణంబుచేతనే నాగుండెలు ఝల్లుమనుచున్నయవి.

ఉ। నేనిట సేవకుండగుట కేగదలంచుచు, నుంటి నయ్యయో।
మానిని కాననలోనబతిబాయగ ఖేదమునొందుచుండెనా।
సూనులు తాతయింటగడు సృక్కెడిదం(డ్రినిదల్లిబాసినా।
మానము గొన్న దైవమిక బ్రాణములన్ గొనిపోవ డెందుకో॥

ఇంకనాగతినిదలంచుకొనక కాలవశంబునకై గడుసంతసిలి ఋతుపర్ణమహారాజుకడకు పోయెదను.

(అనిపోవుచున్నాడు)

(తనలో) నేనుసంపూర్ణమైశ్వర్యయుతుండనై మెలంగుచుండు కాలంబున నతివినయ విధేయతగల నీతనికి వందనంబెట్లు చేయుదును. అట్లననేల! నేరాజ్యభ్రష్టుడైతినని యింతదనుకను వగచినవగపులన్నియు జెవులార వింటినిగదా! అట్టిసత్త్వగుణసంపన్నునకు వందనంబు జేసిననేమి?

(యెదుటకుపోయి)

దేవా వందనము.

(అనిచేతులు మోడ్చుచున్నాడు)

ఋతు — నీకు శుభమగుగావుత.

మంత్రీ? విశ్వావసా! ఈతండెందునిమిత్తమై మనమందిరంబునకరుదెంచినవాడో కనుంగొనుము.

విశ్వా — మంచిదట్లనే చేయుదును.

ఓపరమపురుషా! నీనామధేయంబెయ్యది? నీవిందులకేతెంచినకార్యంబెద్ది?

నలుడు — నాపేరు బాహుకుండనువాడు. నేనెక్కువ విద్యావిశేషవంతుండనుగాకున్న, నశ్వశిక్షాప్రౌఢులును, పచనరచనానైపుణులును నా

యెడనెంచరానిగౌరవంబుంచెదరు. అవిద్యాద్వంద్వంబులయం దిం చుకనేర్పరితనంబుగలదనియు వచించగలను. దేవరముఖసందర్శన లాలసుండనై మీయొద్దనుండనిశ్చయించితిని.

ఋతు—విశ్వావసా! యీతనియందునాకత్యంతానురాగంబుగల్గినది. బాహుకా!

క॥ సూతుడవైమాయొద్దను।
ఖ్యాతిగ కలకాలముందు కాలగజీతం।
బేతరినీవలెనీకటు।
నాతరినరనిముషమైననాగదునీయక॥

గాన స్వేచ్ఛగనిచ్చోనుండుము.

బాహు—దేవరయనుగ్రహమునకు పాత్రుడను.

[పర్ణాదుడనే బ్రాహ్మణుడు ప్రవేశించుచున్నాడు]

పర్ణా—(తనలో) అబ్బబ్బా! యెంతదమయంతినాతనికై పరితపించు చున్నదో యట్లనేయాతండుగన్పించడాయెనుగా! యీ మెవచించిన వాక్యంబులీతరినీసభలోబలెకెదను నలుండైనవాడుండినచో ప్రతివ చనంబిచ్చును లేనిచోనూరకుండును ఇంకనేఋతుపర్ణుకడకేగెదను. (అనిపోవుచున్నాడు)

ఋతు—(చూచి) దేవా వందనము.

పర్ణా—రాజా! ఇష్టప్రాప్తిరస్తు.

(తనలో) ఇంక నాదమయంతిచెప్పినపద్యమునుజదివెదను.

(ప్రకాశముగా)

సీ॥ దుర్వ్యసనాసక్తదూరుడై మెలగినద్యూతమందవనినిజోనుపగలడె?
అన్యతమెరుగని యట్టియవనీశ్వరుండైన పణతిగాననమందుబా యగలడె?
జాలిగల్గిన? బాలగోలుగోలనియేడ్వ పోదనుండి వెడలితానదుము కొనడె?
పరద్రవ్యమున్గోనగ బాడిగాదనువాడు చెలిచీరెసగముదాజింప గలడె?

గీ॥ అట్టినిర్దయస్వాంతుడైయఘవిహీను।
డంచుజగతినినుతికెక్కినవనినాథు।
డబలయనిలోనదయబెంచియత్తవారి,
యింటికడకేగి గనవలెనింతినిపుడు॥
[వినియందరునుయాశ్చర్యపడుచున్నారు]

[ఋతుపర్ణుడుముక్కుమీదవేలిడికొని]
ఏమీ! యీవింత. ఈగూఢసంభాషణమెవరికైయుండవచ్చునో? యప
దార్ధవిచారణచేయనలునికై యాతనికల్కి విలపించినట్లుదోచుచున్న
యది. ఇందెవ్వరునలుడైయుండవచ్చును.
బాహు—[వెలుపలకురమ్మనిపర్ణాదునికనుసైగజేయుచున్నాడు]
పర్ణా—ఋతుపర్ణమహారాజా! సెలవిండు- నేపోయెదను.
ఋతు—మంచిదట్లనేచేయుడు.
(అనిపోవుచున్నాడు.)
బాహు—[వెంటనేతానునుబోవుచున్నాడు]
విప్రోత్తమాయిటువినుడు.

సీ॥ జూదమాడెనటంచుసుదతిదెప్పగనేల గాలవశముదాటగర్త
లెవరు।
అనృతమాడెనటంచనపహసించగనేల వనితనెట్లడవిలోగన
గగలడు।
జాలిలేదటులంచుజాటించగానేల దనకీసరిబాధనుండికనె
నెవండు।
చీరజించెనటంచుజెలియబల్కగనేల సతిపతులకున్వేరుగతు
లుగలవె।

గీ। సదయహృదయుండుకాంతుండు;సఖికినిట్లు।
బలుకగూడునెపతిపైనియలుకబూని।
కాంతులోపంబులున్ననుగాచికొనుచు।
నుండవలె! నివితగదుసేయువిదకైన॥

పర్ణా—(తనలో) ఈప్రతివచనగబిచ్చినయీతండునలుండనియోచింత మన్ననీతనియందునలులక్షణంబులించుకైనగాన్పించవు.

(ప్రకాశముగా) దేవా! మీపూర్వనామధేయంబెయ్యది.

బాహు—(తనలో) ఓహోహో! నన్నునలునిగా గ్రహించెనుకాదుగదా? అపాయంబుసంభవించినది.

(ప్రకాశముగా) విప్రోత్తమా! మాదేశంబునపూర్వపరనామధేయంబులని రెండునామధేయంబులుగన్పించవు. జననకాలంబునజననీజనకులిడునొక్కనామధేయంబుమాత్రమేగన్పించును. అయ్యదిబాహుకుండడు. నేఋతుపర్ణమహారాజకటాక్షవీక్షణలబ్ధమనోరథుండనైకడుకాలంబునుండిపొట్టబోసికొనుచుంటిని. ఆపద్వ్యాఘ్రంబుచమత్కరించిపద్యంబుజెప్పితినిగానివేరుగాదు. మీకీపద్యంబుగరపినకాంతయెవ్వరో నేనెరుంగను.

పర్ణా—బాహుకానేపోయెదను.

బాహు—మంచిదట్లనేజేయుడు.

(తనలో) ఈతండునాసంగతి గనిపెట్టలేదుగదా. మానవవంశసంజాతంబైనక్రోధంబట్లుజేసినది. ఇంకఋతుపర్ణుకడకుపోదును.

[అనిపోవుచున్నాడు]

ఋతు—బాహుకా! ఇంతదనుకనువచ్చినపర్ణాదుడనుబ్రాహ్మణుడునునీవునుయొక్కసారివెలుపలకుబోయియెద్దియో గుసగుసలాడుచున్నట్టువినవచ్చుచున్నది. అదియెద్దియైయుండవచ్చును.

బాహు—దేవా! ఆయనకునునాకును గుసగుసలేమిగలవు. యథోచితంబుగనేను వెలుపలకుజన నాకులగోత్రంబులడిగెనుగాని వేరుగాదు.

[సుదేవుడను బ్రాహ్మణుడుప్రవేశించుచున్నాడు]

సుదే—(తనలో) ఇంతదనుకనుసభలయందు దిరిగిదిరిగి పర్ణాదుడుఋతుపర్ణుసభయందు బాహుకుండను యశ్వశిక్షకునిచే ప్రతివచనంబెరింగిదమయంతితో జెప్పెను. ఆయమయాతండుచాతురిగాడని నన్నువెల్లిదమయంతిద్వితీయస్వయంవరంబనియీసభనుబలుకుమనియాజ్ఞాపించెను. అదియెందుకైయుండునో [అనియాలోచించుచున్నాడు]

ఆహాహా! గ్రహించితిని. ఋతుపర్ణుకడ బాహుకుండు యశ్వశిక్ష
యందతినేర్పరియట. ఋతుపర్ణుండను దెంచిన నీతండు మనరుదెం
చునని యూహించియానయీరీతినివచించెను. ఎంతటివివేకురాలు!

చ॥ చెలిఋతుపర్ణు జేర్చుమని చెప్పమనంబున సిట్టులెంచు నే।
దలచగలేకపోయితినితద్దయునాఘున భాందసంపిటుల్।
మొలకలిడెన్ సఖీమణి వివోహము బాహుకు జేర్చగాజుమీ!
అలికులవేణి లోదలపుహా! గ్రహియింతు రెయెంతవారలున్॥

ఆహాహా! యేమీ! నళునియందామెకుగల యనురాగము! అం
దుచేతనే-

చ॥ కురులనుదువ్వదామె! నెఱిగొప్పపయిన్ బువులుంచదామె! దా।
నొరులతో బలుకదామె! తనునొయ్యరినంచు దలంచదామె! బల్।
మురిపెము జూపదామె! తనమోమునవశ్రులు మాన్పదామె! ముం।
గురులు దొలంచదామె! సుమగుచ్ఛములన్ గనకుండు దుఃఖియై॥

యెంతటియనురాగంబుగనకుండిననీగతినుండునా! యీకాలంబున
స్త్రీలు తాము వస్త్రభూషణభూషితులై యుండుటకు పతుల ప్రేమం
బుగోరుచుందురుగాని యనురాగపూర్ణులై గోరరు- పూర్వము—
మొన్న జూడ-

ఉ॥ కన్నులనీరుగారె; నలకాంతమురుమ్ గన తెల్లవారెనా।
కన్నియ పాల్పుజారె; గను గాటుక చెక్కులమీద జేరెనా।
సన్నపు మధ్యమూరె; నెరజాణపయిన్ గన గాకమీరెనా।
వన్నియలన్ని పారె; ఘనవంత జనించగ కాంతకిత్తరిన్॥

అట్టివిలాసవంతురాలగునింతికి ద్వితీయస్వయంవరంబని ఋతుపర్ణు
కడవచించుమని దమయంతియాజ్ఞాపించెను. ఆబాహుకుండు నిశ్చ
యంబుగనలుండైనచో నాతనియంతరంగం బెంతకొందలంబునొం

దునోకదా? అయిననాయింతి యంతరంగంబునదురభిప్రాయం
బించుకైనగన్పించదుగానసంకోచింపకవచించెదను.

[అనిపోవుచున్నాడు]

ఋతు—బాహుకా! యెవ్వడోయొకవిప్రుండిటవచ్చుచున్నవాడు. చాటుగనుండుము.

[అనబాహుకుండట్లుచేయుచున్నాడు]

ఋతు—దేవరవారెచ్చటనుండియోకార్యాయత్తచిత్తులై యిచ్చటకరుదెంచితిరి. దమయంతీపరిణయమహోత్సవకాలంబున దేవరవారి నవిదర్భరాజుగారి గృహంబునగాంచినాడను. వారందరుసేమంబెగదా?

సుదే—ఉ॥ మంగళమయ్యెభీమునకు; మంగళమాదమయంతి కెంతయున్।
మంగళమాయెబంధులకు, మంగళమేతగుభృత్యకోటికిన్।
సంగరమోహనాస్త్రులగు స్వామిజనంబులు క్షేమమేసుమీ।
మంగళమింద్రసేనునకు, మంగళమానలరాజుకూతుకున్॥

బాహు—(తనలో) ఆహాహా! ప్రథమచతుర్ధచరణంబులునాహృదయారవిందంబున కమందానందంబునొసంగుచున్నవి. గానిభూలోకైకచక్రవర్తియగునలచక్రవర్తిబిడ్డలొకనియింట నుండవలసివచ్చెననివెతగల్గుచున్నది

ఋతు—పాపమత్యంతసత్యవాక్యాదురంధరుండగునలరాజుబిడ్డలు క్షేమంబుగనుండిరనివిన నాకపరిమితానందంబుగల్గుచున్నది.

సుదే—నేనువచ్చినకార్యంబుదెల్పుమనిమీరాజ్ఞాపించితిరి. ఇదెవినుడు.

గీ॥ కడగిదమయంతినలునిచేవిడువబడుచు।
నడవిలోపలదుఃఖంబుననుభవించి।
తుదకుదెగియించితిరిగిదాముదముమీర।
పరిణయంబందదలచెనువెరవుమాని॥

గానదమయంతీద్వితీయస్వయంవరంబెల్లియనిసకలదేశాధీశులసభలకెఱిగించుచుమీకడకరుదెంచితిని.

బాహు—[అనవినితలవంచుకొనుచున్నాడు]

ఋతు—

ఉ॥ ఎంతటిమాటవింటినలయింతిదొయుపన్యసించు నేసభ౯।
శాంతుని దేవవర్గమును గాదనిగోరివరించియుంతకు౯।
న్నంతటియాపదే మొదవెసకోట నిల్చెనెభూతలంబుఁయా।
కాంతవహించునేముదము;గల్లలునిట్టివివిన్నచో మదిన్॥

విప్రోత్తమా! మీరెంతటిసత్యవంతులయిన మీమాటను పాటిసే
యజాలను.

క॥ ఇమ్మహినిట్టివిబుట్టునె।
కొమ్మొకనిర్భాగ్యురాలెగోరగనితరు౯।
నమ్మెనుమీ,మీమాటలు।
నమ్మగమదిలోననాకు నాటవుసుమ్మీ॥

దేవా! యీవాక్యంబులతిరిగి బలుకకదయచేయుడు.

సు దే—ఆ॥ వె॥ చిన్ననాటనుండి చెలగినగతికిని।
దగినరీతిమీరుదలచినారు।
కల్లలాడనాకుగలదేమిభాగ్యంబు।
భాగ్యమున్ననిట్లుబలుకనగునె॥

గాన మీరచ్చటికివచ్చేసియీసంగతినివీక్షింపుడు

ఋతు—పలుపలుకులేల? యిదివినుడు.

చ॥ రవియుసుధాంశులిద్దరును రాజులుగారు;యశోదనందనుం।
డవనినివిష్ణుగాడికసుధాంశధరుండమలుండుగాడు;యా।
పవనుడుభూతకోటులకుప్రాణునోసంగగలేదు;యెన్ననా।
ప్రవిమలగాత్రకిట్లయినపైవిషయంబులునిశ్చయంబులే॥

సు దే—రాజా యెంతవచించిననునావాక్యంబులనుచితంబులుగదలంచు
చుంటిరేమి? బ్రాహ్మణబీజోద్భవుండైన వాడిట్టుల నృతంబులబల్కు
నూహించునా;ఈమాటబూటకంబయినచో నాప్రాణంబొసంగె
దను, పైనంబుగండు, లెండు.

ఋతు—దేవా! యెరుగకమీతో వాదించితిని.

గీ॥ ఆర్తరక్షణుడని యెడియావిదేవు।
డట్లువిధియించె గాబోలునవనిసతికి।

మెరుగ కారీతిబొంకితికరుణబూన।
వలయుని దెజాలు పదివేలవందనములు॥

బాహు—(తనలో) గర్భనిర్భేదంబులైన వాక్యంబులువినియునాహృదయంబునిర్భయంబుగనున్న దేమి?

ఋతు—బాహుకా!

మానిని॥ సేవకరేవువిదర్భకుబోవలెసిద్ధము జేసుకునుండుసుమీ।
పోవలెగాదమయంతివివాహముపూర్వపురీతినిజర్గుజుమీ।
నీవుముదంబటులొందివివాహము నేత్రముకింపుగ జూడుసుమీ।
భూవర కాంతకుదుర్మతినెట్టులబోధన జేసిరొవింతసుమీ॥

బాహు—[గద్గదస్వరముతో] చిత్తమట్లనే చేయుదును,

ఋతు—విశ్రోత్రమా అందరమునునిజమందిరంబులకుబోదము.

[అనినందరునునిష్క్రమించుచున్నారు]

గద్య॥ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావార రాకాసుధాకర; రాజబిరుదాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హారితసగోత్రపవిత్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్దార్ వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాదజనిత, కవితాధౌరేయ, బుధజనవిధేయ భుజంగరాయనామధేయ, ప్రణీతంబయిన "నలనాటకంబు"నపంచమాంకము. సంపూర్ణము.

శ్రీ.

శ్రీ ర స్తు.

నలనాటకము.

షష్ఠాంకము.

రంగము—అయోధ్యాపురము.

[నలుడుదుఃఖాక్రాంతుడైరథంబుసిద్ధంబుజేసికొనిగూర్చుండెను]

పూర్వజన్మంబగునాదమయంతీపరిణయకాలంబున నక్కాంతచేవరింపబడుదునని యాసచేనొందుచున్న యానందంబును, సకలసామ్రాజ్యవిహీనుండనైయొకనికడసారథిగానుండి ద్వితీయపరిణయంబుజూడబోవుదుఃఖంబునుసమంబుగనున్నవి! అబ్బా! మేముహంసతూలికాతల్పంబున నత్యంతప్రేమానుబద్ధులమై యేకశరీరంబుగబన్నుండిన నక్కాంతయెవ్వనిచెంతజేరునోగదా!

ఉ॥ చన్నులుబొంగరాలు; నెరజాణకురుల్ భ్రమరంబుతాను;గన్।
సన్నపుమీలడాలు; సరసంబసుధోద్ధతజాలు; మధ్యమున్।
సున్నకుజోడుబోలు; చెలిశోభమెరుంగునునేలజాలు; నా।
చిన్నిమిటారియొక్కనికిజిక్కెగదా! ననుబాసిదైవమా॥

ఓదమయంతీ రేపటిదినంబుననాగొంతుగోయ యోచించనేమియపకారంబొనర్చితివి? కాంతా! నేగాంతారంబుననెడబాసితిననియా యాక్రోధంబు?

ఉ॥ అంతటనీకచీరమపుడచ్చటనేలనునుండజూచినే।
వంతనునొందిబాయనదిపంతముగాదలపోసి, కాంతరో।
యింతయొనర్ప నెంచితివిమేనటులేమియెరుంగనేసఖీ।
గొంతుగగోసికొంటిచెడుకోరికెలూరిమనంబులోపలన్॥

కాంతా! కాంతారముననున్నగడియలేయీగడియలకన్నఘనంబగు నానందంబునొసంగినవి. యెంతటినిర్భాగ్యజన్మమోగానిసామ్రాజ్యంబుగోల్పోయికాననంబుజేరినదిమొదలు నొకొక్కగడియకన్నొకగడియయందాపదలేగాని సుఖంబుగానరాదాయెను. కాంతా! నన్నువిడనాడియేభూకాంతునివరించ నెంచుకొంటివి? పూర్వము నన్నువరించుటకై పొందినపరితాపంబీతులువకోపంబుచేత నేమరచిపోతివా! పూర్వః—

ఉ॥ మారుడవంచు; రాజసుకుమారుడవంచు,వరించసుందరా।
కారుడవంచు; మోహపువికారుడవంచు; విరోధికిన్లయా।
కారుడవంచు; నాకుసహకారుడవంచు; మదోద్ధతప్రతీ।
కారుడవంచు; బల్కినప్రకారమునేడపకారమయ్యెడిన్॥

ఓకాంతా! యింతయపకారంబుదలంచిన నీరూపంబుమరచిపోద మన్నమరపురాదేమి?

సీ॥ శరదిందునిభకాంతినిగిసించువదనంబుతిలకధారణముచే జెజరిల్లె।
బంగారుసరిగంచు చెంగావిచీరెబల్ నడలరీవ్రలచేతనందమొందె।
కంచుకంబెడలించగమెకించుకుచములుపగరు బంగరుతోడజగడమాడె। మధురోక్తివితతులుసుధధారలైపార చిలుకబారులు దాముజేరవెరచె॥

గీ॥ అట్టి సుదతిరొ నిన్ను నేనతులితముగ।
గలసినదిజూడ గలయయ్యెగన్ను నీరు।
కారుననుబాసి యితరుని గోరగాను।
తగదుతెగదిక మదినమ్మ్రతరుణి నీకు॥

అదిగాక, మన్మందిరంబున క్రీడావినోదంబులన్ దేలునపుడుజూపిన వాయనురాగంబు నెరుంగవా?

చ॥ మృదుతరహంసతూలికను మల్లెలమిక్కిలి జల్లి మెల్లగా।
బదములు జేరబట్టుటకు బాణిపయోరుహద్వయం ద్వమిప్పుడే।
నదము చు గాలుపైనిడగనా యనురాగలతాంతమార్గ! యో।
ముటతరా చాలుచాలనెడిముచ్చటలన్ బలుకంగ జేసెమున్॥

దైవమా! యింత వెత్తినిబడుచుంటి నేమి? బిడ్డలుగలిగినమదితగర్మ వశంబున గానసంబునబడితి, మొదబాయకీనుకగని తిరుగా పరిణయంబగునట, ఇట్టివింతగలదా!

ఉ॥ లేమలుభూతలంబునను లేరె! వరించిన ప్రాణనాథులన్।
తామెడబాసి క్రోధములదాల్చుచు వెండియు బెండ్లియాడిరే।
యీమది రాత్రికీగతిని నెట్టులదోచెనొ! యక్కటక్కటా! ।
భామకు బిడ్డలుండి, గనుమా! పెరవానిని గోరజూచెడిన్॥

ఓ చిన్మయరూపా! సృష్టిస్థితిలయకారణభూతుడా! యెందుకీ నలరాజుని బ్రతికించితివి?

చ॥ తనయుల బాసితిన్; తుదకు దన్వినిగానన పాలుజేసితిన్;।
వనమునురోసితిన్; ప్రభుల పాలిటగొల్చెడి వేసవేసితిన్;।
ఘనతను ద్రోసితిన్; యిపుడు గాంతవివాహముబాడ జూసితిన్;।
వనమున గాసితిన్; యిటుల బ్రాణము త్రైదును మేనమోసితిన్;॥

బిడ్డలారా! మీజననిగతి గనుగొంటిరిగద?

చ॥ తనుపడు ఖేదముల్ గనుచు దల్లడమందియరణ్యమందు నే।
బనుపడి, నిద్రజెందుతరి ప్రాణసఖిన్ విడనాడినందుకే।
కినుకవహించిదాను, నను కేవలముల్ విడనాడెనింకమీ।
జననివివాహమాడునట చాలనిచాలనికూకలెయ్యరే॥

అయ్యో నా సంగతిని నేమరచిపోయి నా కాంతను దలంచుచుంటినే! అదిగో ఋతుపర్ణ మహారాజుగారు విచ్చేయుచున్నారు. ఆయన విన్న మోసంబువచ్చును. [అని నిలబడుచున్నాడు].

[ఋతుపర్ణ మహారాజుగారు ప్రవేశించుచున్నారు.]

ఋతు—గమనవేగంబుగల నశ్వంబులబూన్చి రథంబు సిద్ధంబు జేసితివిగద!

బాహు—సర్వంబుసిద్ధంబుగనుంచితిని, రథంబు నెక్కుడు.

ఋతు—[గుఱ్ఱములవంకఁజూచి] బాహుకా! యీబక్కగుఱ్ఱంబు లె
క్కరణినక్కడకు మనలను గొనిపోఁగలవు? వేఱొకగుఱ్ఱంబులం
బూన్చుము.

బాహు—గీ॥ రాజ!యశ్వంబులనుజూచిరహిఁజలంగి।
బక్కవివిగూడదనుచునుబలికినారు।
నేటిరాత్రికబోవునాబోటిపురము।
గనుఁడిచాతుర్యమిందులోఁగలదుమిగుల॥

ఋతు—ఔనే!యీగుఱ్ఱంబులంబూన్చియే నేటిరాత్రికయోధ్యకుఁజేర
గలముగా! ఇంతదనుకను యశ్వశిక్షయందు నేర్పరివని వినియుం
డుటయే గానికనియుండలేదు, ఇప్పుడుజూచెదను.

[అనిరథముపైనెక్కుచున్నాఁడు].

బాహుకా! ఆదమయంతీకాంతయొనరించుకార్యం బకార్యంబును
మీ? పాపమానలరాజుకింతియైయిట్లుజేయనగునా!

బాహు—రాజా!కనికరంబిసుమంతయైన హృదయంబునఁగనక కాన
నంబునసతినెడబాసిన దుర్భాగునివదలి పరిణయంబుగా నేరంబు
గలదా?

క॥ పతినెడబాయఁగలేకను।
ప్రతులితమతియగుచుఁగాంతయవనీశ్వరునిన్।
బ్రతిమాలవిడువవలదని।
సతిగాననమందుబాయసరసుఁడెచెప్పుమా॥

ఋతు—బాహుకా!ఇంకరథంబునునడుపుము?

బాహు—చిత్తమట్లనేచేయుదును.

[రథమును నడుపుచున్నాఁడు].

ఋతు—ఆహాహా!యేమియీవింత!

లయగ్రాహి॥ ఎందుగనలేనివడినందముగఁబోవుచును ముం
దుగనువస్తువులనందగనుజేయన్।
అందినవిశేషములనందముగ బూర్వమున
గందుమటుగన్నులకువిందులగుచుండన్।
యుందు రథచక్రములసందడిని పలుకువిన
కుందుమహాహా!ధ్వనులుదుందుభినిబోలన్।

పొంగఁగవివాహమున కుందిగలమింకమది
సంశయములేదు రథచందమునుజూడక॥

అబ్బా! బాహుకా! నీయశ్వశిక్షకు నాయంతరంగం బెంతయు సంతసించెను నాకక్షహృదయంబనువిద్య గొంచెము దెలుసునుజుమీ!

బాహు— అక్షహృదయంబన నేమి?

ఋతు— దూరంబుననుండి గనిననువృక్షంబులంగలపర్ణఫలంబుల లెక్కించక యేయెన్నుట.

బాహు— అట్టివిద్యను దేవరవారెరుంగుదురని యిదివరకెరుగనుసుడీ. అట్లయినయెడ నీవృక్షంబునంగలపర్ణఫలంబులం జెప్పుదు?

[అని చెట్టునువ్రేలితో జూపుచున్నాడు].

ఋతు— ఆవృక్షంబునపర్ణంబులు ౩౬౦౦౦౧౧, ఫలంబులారువందలు (౬౦౦) ఇది నిశ్చయంబైనగణనగాని వేరుగాదు.

బాహు— మీరుచెప్పినవాక్యంబులు నిక్కంబులని నమ్మజాలను. నేబోయి లెక్కబెట్టివచ్చెదను.

[అని రథముదిగిబోయి లెక్కబెట్టితిరిగివచ్చి].

దేవా! నమస్కారము. యీఫలపర్ణంబులు మీరువచించినన్నియే యున్నవి-మీరిట్టివిద్యాపరిపూర్ణులని నేనెప్పుడు నెరింగియుండలేదు మీరీవిద్య నాకు గరవుటకు బ్రార్థించుచున్నాను.

ఋతు— మంచిదట్లనే కరుపుదు!

[అని అక్షహృదయరీతిం జెవులో జెప్పుచున్నాడు].

బాహు— దేవా! యీయక్షహృదయంబుచేతనే ధన్యుండనైతి నాజన్మకు పవిత్రతగలిగినది మీకువలయునప్పుడు నేనశ్వహృదయంబు నేర్పెదను.

ఋతు— మంచిదట్లనే జేయుము.

బాహు— వెలుపలకు జనన త్యంతంబైన పనిగలదు, నేదిగెదను.

[అని దిగుచున్నాడు].

కలి— [కర్కోటకవిషము గ్రక్కుచు నోటలనుండి వెలువడెను].

బాహు— [కలినిజూచి కోపావేశముఖుండై పళ్ళుపటపటగొరుకుచు].

గీ॥ ఎవడవురరీవు! మూర్ఖుడ! యీశరీర।
మందునివశించి వాడవు, మందుబోలి,।

యుందు శాపంబు నిత్తు నా డెందమునకు।
విందుగలగంగ; నలుడనుకొందు వికను॥

కలి—దేవా నేకలిపురుషుడను ముమ్మాటికి మూర్ఖుడను, రక్షింపుడు రక్షింపుడు.

దేవర కాయంబునం గల కర్కోటక విషంబుచే గాసిల్లుచుంటిని "మిమ్ము గీర్తించిన జనంబులకు నావలని భయంబించుకైనను గ స్పించదు."

బాహు—మందుడా! రక్షించినాడ? నిరపరాధినైన నన్ను బాధించినను నీప్రార్థనల నంగీకరించి క్షమించినాడను, పొమ్ము.

కలి—దేవా! అట్లనే చేయుదును [అనిపోవుచున్నాడు].

బాహు—(తనలో)

చెలి నెడబాపెను నడవుల
దలచగ నొకనింట నన్ను దాసుని జేసెన్
పలువెతల బెట్టుటకుని
కలియే ప్రాధాన్యమైన కారణము సుమీ॥

ఇంక నేరథంబు నెక్కెదను [అనిరథము నెక్కుచున్నాడు].

ఋతు—బాహుకా! కళ్ళెంబుల జారవిడువుము.

ఆహాహా! విదర్భాపుర సమీపంబునకు వచ్చినట్టుదోచుచున్నది.

చ॥ అదెగను బాలకుల్ పశుల నక్కడ పచ్చిక మేపుచుండెడిన్।
పదుగురు నాగలుల్ నడిపి ప్రబ్ధలు జేసిన చాలులల్లవే।
పడపడె కాలిత్రొక్కుడుల మార్గములల్లవె తెల్లనయ్యెగా।
అదిగో విదర్భబాడు మహాహాగను పండువు జేయుచుండెడిన్॥

అబ్బా యెంతలో విదర్భాపురంబు జేగితిమి? బాహుకా నలమహారాజు వివాహసమయంబునకును నిప్పటికిని భేదంబు గలదు సుమీ.

చ॥ ఇలగల రాజవర్యులిట కెందరొ వచ్చిరి స్యందనంబులన్
కలకలలాడెనూరవుడు గల్గినదీపపు గాంతి చేతబల్
చెలగను దుందుభిధ్వనులు చిత్తములత్తరి సంతసిల్లనీ
వెలకల పాటు లేదప్పుడు వింతసుమీ మనరాకలిచ్చటన్॥

అదిగాక—దమయంతీకాంత యంత నిర్భాగ్యురాలుగాదని నేనా బాపనితో వాదించుటనే పెరిగియుంటివిగదా యెంత వెఱ్ఱిపని జేసితిమి?

మత్తకోకిల॥ వారిజాక్షిస్వయంవరంబని బ్రాహ్మణుండటుబాసలన్।
మేరలేకనుజయగానవి మిథ్యగాదలపోయకన్।
జేరినాము విదర్భకిప్పుడు సిగ్గుసిగ్గగు నెన్నడిన్।
మారువలుకయోధ్యకిప్పుడు మళ్ళిపోదము లెమ్మికన్॥

బాహు—దేవా తొందరపడకుడు. ఆవిప్రోక్తముండువచింపువాక్యంబులనిశ్చయానిశ్చయంబులగనుగొందము.

ఋతు—బాహుకా! నీవాక్యంబులంబట్టి నిచ్చటనిలువవలయునుగాని నాకుగుండెలుతాళకున్నవి.

బాహు—రాజా! భయంబునొందకచిత్రంబుగనుము.

ఋతు—మంచివట్లనే జేయుదము. నీవుయశ్వంబులకడనుండుము నేబసకుజనియించుకవిశ్రమించెదను.

[అనిపోవుచున్నాడు]

బాహు—(తనలో) యీపురంబునదమయంతీపరిణయచిహ్నాలించుకైనగన్పించకున్నవి దైవమా!

చ॥ అతివను మున్నుగొన్నసమయంబునదేవతలిచ్చటన్ దయన్।
సతిపతులిద్దరున్ సమము, సంపదలందున, నీడుజోడునన్,।
అతిచతురుండుబ్రహ్మయన, నత్తలు, మామలు, బావ, లందరున్।
మితికనిమీరు ప్రేమలను, మెప్పు, నొసంగిరి, నిప్పుడిట్లయెన్॥

యెవ్వతెదో యిటవచ్చుచున్నది. ఇంకనేమాట్లాడక నూరుకొనియెదను.

[కేసినిప్రవేశించుచున్నది]

కేసి—(తనలో) పర్ణాదునికిప్రతివచనంబిచ్చినవాడుబాహుకుండట. యాతనియందుదమయంతికినలుడనిమోహంబుగలదు ఆయమయాజ్ఞానుసారంబునయాయనవృత్తాంతంబెరింగెదను. (ప్రకాశముగా) దేవా! తమనామధేయంబెయ్యది.

బాహు—నాపేరుబాహుకుండందురు.

కేసి—తమరిచ్చటకరుదెంచినకారణంబెయ్యది.

బాహు—ఋతుపర్ణమహారాజుగారు దమయంతిపునః పరిణయమ

హోత్సవంబుజూడరా నేనాయనకుసారథినై వచ్చితిని.

కేసి—కాననంబునసతిపైకనికరంబులేక పతివస్త్రంబునసగంబుజించు కొననేటికినినావస్త్రంబునేధరించుచుమలినంబైనతనువును జడగాన్ననలుకలును గలిగియవనితలంబునశయనించుచు మెలంగెడనింతిప తిదయావిహీనుండైయేచెంతనున్నవాడోగదా! .

[అనవినిబాహుకుండుమొగము ద్రిప్పికొనుచున్నాడు]

కేసి—(తనలో) ఈతండునేనీవాక్యంబులుబలుక బాష్పపూర్ణుండైమొగంబు ద్రిప్పుకొనుచున్నాడు నేనాసంగతిదమయంతికి దెల్పెదను [అనిపోవుచున్నది] [తిరిగివచ్చి]

(తనలో) ఈసంగతిదమయంతి కెరింగించితిని. ఈతనిగొంచెమునలునిగాశంకించియాతండుపచనంబుచేయుసమయంబున కొంచెము జూచిరమ్మనిపంపెను అట్లుచేయుదును.

[అనిచూచుచున్నది]

ఈయనచాతుర్యంబంతదియుదమయంతితో జెప్పెదను.

[అనిపోయి] [నలునిబిడ్డలనుతీసుకువచ్చి]

(తనలో) ఈతనికివంటలయందద్భుతమైననేర్పరితనముగలదనిదమయంతితో జెప్పయామెయీతనినలునిగా శంకించితనపిల్లలనుజూచి మోహాపడుననిబంపెను.

[అనిపిల్లలనుబాహుకునకు జూపుచున్నది]

బాహు—[పిల్లలనుజూచికన్నుల నీరుపెట్టుకొని తొడలమీదగూర్చుండ బెట్టుకొనుచున్నాడు]

ఇంద్రసేనుడు—కేసినీ! మానాయనగారుజ్యూతంబున రాజ్యంబుగోల్పోయికాననంబుపాలైనదిమొదలుమమ్మెవ్వరునింత ప్రేమాస్పదులై యాలింగనము జేసుకొన్న వారులేరు. ఈయనయెవ్వరై యుండవచ్చును.

బాహు—[మొకమాటవగయాలింగనముజేయుచు కన్నీళ్ళుబొటబొటకార్చుచున్నాడు.]

కేసిని—బాహుకా! ఆపిల్లలనుజూచి మీరుకన్నులనీరుపెట్టుచున్నారు మీకేమికావలెను.

బాహు—వీరికినినాకునుసంబంధంబెంతయులేదునాబిడ్డలనుబోలియుండుమద్దిడుచుంటినిగానివేఱుగాదు. పడతీనీవు పలుసారులువచ్చిన వేరుగాయోచింతురు.

కేసిని—(తనలో) ఈసంగతిదమయంతికిజెప్పెదను.

(ప్రకాశముగా) బిడ్డలారారండు.

[అనిపిల్లలనుదీసుకుపోవుచున్నది]

[భీమరాజుపరిచారకుడైనమాధవుడు ప్రవేశించుచున్నాడు]

మాధ—(తనలో) కేసినిచెప్పినచిహ్నంబులంబట్టిదమయంతీకాంతబాహుకునినలునిగాగ్రహించి వానిందోడ్తెప్పించజనకునిం బ్రార్థింప యాతనియాజ్ఞాప్రకారముగానేనిచ్చటకరుదెంచితిని (ప్రకాశముగా)! బాహుకా? భీమరాజుగారుమిమ్ముదోడ్తెమ్మని నాకాజ్ఞాపించిరి- పోదమురమ్ము.

బాహు—ఓహోహో! దమయంతినన్నునలునిగాగ్రహించి యుండలేదుగద?

గీ॥ కేసిననియెడిదమయంతిదాసియొకతె।
మనవిగాజేరిదగ్గిరమాయలాడె।
అట్టెపిల్లలదోడ్తెచ్చిగుట్టుమట్టు।
గనుచుదెలిపెనునలుడంచుకాంతకిపుడు॥

అందుచేతనేభీమరాజుగారు నాకుకబురునంపిరి. లేనియెడవారునన్నేమెరుగుదురు మాధవా! ముందుదారిజూపుము.

మాధ—బాహుకా! నీతీరుగననలునిగానటించుచుంటివి. నిశ్చయంబుగ నలుడవైనచోభీమరాజుగారియింటికిదారేరుంగవా? అయిననీకును నలరాజుకును రూపంబుననిసుమంతైన పోలికలేదు. ఇట్టికురూపివినలుడెట్లవుదువు. ఇదియేదియోమాయజేయుచుంటివి.

బాహు—మాధవా! నీతోనేనునలుననివచించితినా! నన్నుకేసినినలునిగాభ్రమపడెనేమోయనిపరితపించితినిగానివేరుగాదు ముందుకు నడువుము.

మాధ—బాహుకా! అదెభీమరాజుయు దమయంతియు గూర్చుండి యుండిరిజూడు.

భీమరాజా! బాహుకునిటుదోడ్తెచ్చితిని.

భీమ—బాహుకా! యీయాసనంబుననధిష్టింపుము.

బాహు—చిత్తమట్లనేచేయుదును,

[అనగూర్చునుచున్నాడు]

దమ—(తనలో) ఈతండునాప్రాణనాథుండుకాడేమో! యీతనికె ట్లునమస్కరింతును అయిననాకంటెముదుసలిగదోచుచున్నాడు,న మస్కరించిననుతప్పులేదు.

(ప్రకాశముగా) దేవా! వందనము [చేతులుమోడ్చుచున్నది]

బాహు—కాంతా! నీకుశుభమగుగాత.

దమ—[కన్నులనీరుపెట్టుకుని] అబలననిదలపకయరణ్యమందెడబాయ నర్ధరాత్రమందుసర్పదష్టురాలనై పలువెతలనొందుచుండ నన్నుగా పాడరానినాథునకు నేనేమియపకారమొనరించితినో.

బాహు—సామ్రాజ్యవిహీనుండైన పతి బ్రతికియుండుటయే యప కారంబు.

దమ—సతులుపతిసౌఖ్యమున్న సామ్రాజ్యమునకు వగతురా!

బాహు—ముఖప్రీతులకువెరతురా?

దమ—ముఖప్రీతులనుటకునేనేమిదుర్మార్గంబుదలంచితిని.

బాహు—దుర్మార్గంబులుభగవంతుండుగనుంగొనును.

దమ—దైవమా! నాథునివిషయమైదుర్మార్గంబిసుమంతైనసుమెరుంగ ను, వున్నయెడదెలుపుము.

బాహు—సఖీ! దైవంబుదెలుపవలెనా! సిగ్గుపషుము.

చ॥ చెలియ! యరణ్యమందుగనజెల్లకనిన్నెడబాయగాను! నీ।
వలుకవహించియింకొకనిహా! వరియించెదవంచునెల్లచో।
బలికిరిబ్రాహ్మణోత్తమును, భామలకిట్టివినీతులయ్యెడిక।
పలుకులికేలయెన్నబుతుపర్ణునిరాకలుసాక్ష్యమేసుమీ॥

చెలియా! ఐశ్వర్యయుతుండగుభీమరాజుకొమార్తెవనినలుండువా రొగ్గడుసుమీ!

చ॥ తరుణి! సిరుల్దొలంగినను; దారత్యజించినబీదయంచు, నే।

నారులకు సేవజేయనయినా కొఱడవంతలపాలునైన నఃనక।
పరులటురూపహీనుడని పాటియొనర్చ కనున్న గానిఃనా(
పరువుకులోపమెద్దిః వినుపంకజనేత్రిరోయిలకపోమొదక॥

[అనిపోనుద్యుక్తుడై లేచుచున్నాడు]

భీమ—ఓహెూహెూహెూ! యేమీ! నీవునలరాజువేనా! ఆగ్రహించ కుము. [అనికూర్చుండబెట్టుచున్నాడు]

దమ—పర్నాదునివలన ప్రతివచనంబెరింగినదిమొదలు దేవరవారునాధులని గ్రహించిదమయంతీపునః పరిణయంబని ఋతుపర్ణుకడబలుకునెడఋతుపర్ణుడును ఆయనకుసారధిగా దేవగవారును యరుదెంతురనియోచించిను దేవుడనుబ్రాహ్మణునిబంపితిమి గాని వేరుకాదు.నిశ్చయంబుగపరిణయంబైనచో నెందరురాజులిందుల కరుదెంతురో దేవరయెరుంగుదురు[యేడ్చుచున్నది]

బాహు—కాంతా! చింతిల్లకుము. నీవాక్యంబులకును, నిర్వర్తింపబడినకార్యంబునకునుసరిగానున్నది. నాయందునీకుసంపూర్ణంబైన యనురాగంబుగలదు గాని మూడువత్సరంబుల క్రిందట నెడబాసిన ముదితనుయెట్లుబతివ్రతగా గ్రహించగలను.

దమ—నాధా! మిమ్మెడబాసిననాటనుండి నేకవేణినిధరియించి నాటి వస్త్రార్థంబుపరిధానంబుగజేసికొనియుంటినిగాని వేరేమియు నెరుంగను అందుకుభగవంతుండెసాక్ష్యము.

(గగనవాణి)

రాజా! ఈయింతిని నేనును, శశిరవులును, మూడువత్సరములనుండియుగాచుచుంటిమి. ఇసుమంతైనలోపంబులేదు చేకొనదగును.

[అనపూలవానగురియుచున్నది]

భీమ—ఈకాంతపాతివ్రత్యప్రభావంబున మనయుభయకులంబులుపవిత్రమైనవి.

బాహు—మామగారూ! మీరానతిచ్చినవాక్యంబుసత్యంబు

భీమ—నలరాజా! నీకింతదనుకనుప్రభువైనఋతుపర్ణుకడకేగియాయననుదోడ్కొనివచ్చినీవైభవంబుజూపెదను.

బాహు—అట్లనేచేయుదు.

[భీముడుపోవుచున్నాడు]

మాధ—రాజా! మిమ్మనరాని వాక్యంబులంటిని- మూర్ఖుఁడని క్షమి యింపుఁడు.

బాహు—యెఱుంగక వచించితివిగాని మాయందు కినుకను వచించ లేదు- పొమ్ము.

[మాధవుఁడుపోవుచున్నాఁడు]

బాహు—ఇంతీ! నీచావస్థయందుపిశాచశత్రోరగభయంబులు లేకుం డునటులసదయహృదయుఁడైకర్కోటకుండునన్నుఁగరచి యవస్థకు దగినటులవికృతిరూపునుజేసెను నాకవసరంబగునపుడాతని దలచ పూర్వరూపంబువచ్చునటులవరంబిచ్చెను. గానదలంచెదను.

[అనికర్కోటకునిదలచిపూర్వరూపమునుదాల్చుచున్నాఁడు]

దమ—ఆహాహా! యెన్నాళ్ళకుఁజూచితిని యీరూపంబు? నేఁడుగదా సుదినంబు.

నలు—ఇదియుభయులకునుసుదినంబే- యేలనన.

శా॥ పంతంబాడిసుధాకరుల్ క్షణములోభంగించునీమోముయుఁన్।
రంతుల్ జేయుగిరుల్ నణంచగలనీరమ్యోరుదేశంబులున్।
సంతోషంబునకంతుబాణధృతినిన్ స్థాపించుచుండంగనో।
కాంతాగూడదలంతునెమ్మదిని నాకంతుండుశాంతుండుగాన్॥

పలుపలుకులేల

చ॥ చెలియధరామృతంబిపుడుజీవమునిల్పెడిపానకంబగున్।
బలిమగుగబ్బిగుబ్బలను బట్టమనోహరమైనపండ్లగున్।
కలికిరొనీదుయావనముగాగనునామయిపూలతెవింతగా।
కులికిమనోహరాంగునకుఁగొంకకనీబిగికౌగిలియ్యుమీ॥

దమ—హృదయేశ్వరా! నాయెడలోపములున్ననూ కాపాడవేఁడు చుంటిని.

నలు—తరుణీ! సందియమెందుకు.

లయగ్రాహి—అందమయినట్టి యరవిందములగ్రాలుమకరంద
ములగ్రోలుచళిబృందములుచెంతన్।
సందడినిజేయదగఁజెందమునపాదు శౌనికందు
డొగిబాణములవిందొసగుచుండన్।
అందదగునీయధరమందుగల సద్రుచిరబిందువు

లునాతమికివిందొసగుచుండఁగ।
కందుడికబొందుమని తొందరనుజేయగనుయిం
దుముఖినిఁగలసిబొందుదుసుఖంబుఁగ॥

పరమానందంబునొందుచున్నయోహృదయమా!

చ॥ ముదితకుచెక్కులెండె; చనుముక్కుల టెక్కులణంగె; రొమ్మునఁ।
పదునుతొలంగె; గన్నుగవవాతిజెలంగెను; డెందమందునఁ।
కుదురుతొలంగె-నేటికిని కోమలి మోహపుముద్దుబొమ్మయై।
పడెపడెసార్లుగన్నులకుబట్టముగట్టెడిమోహరాజ్యముఁ॥

[ఋతుపర్ణుడునుభీమరాజును ప్రవేశించుచున్నారు]

నల—ఋతుపర్ణ రాజావందనము

ఋతు—నలరాజా! పదివేలవందనములు నేడుగదాసుదినము

చ॥ తరమెరుగంగలేకమిము, దాల్చితివంటలజేయునట్లు; నే।
పరమదయావిహీనుడను, బాధలనెన్నియొబెట్టినాడ; మీ।
కరుణకునేనుపాత్రుడను, కంజదళాక్షుక్షమించగోరెదఁ।
తరమె! ధరఁ, నుతించగను, దాసుడనో నలరాజనీకికఁ॥

నల—రాజా! మీరెంతయు శేవకావృత్తి చేయించితిమనిచింతింపకుడు-
నేటిదనుకనుమీవలననేబ్రతికితినిమామా! విదర్భరాజా!

మత్తకోకిల॥ అల్లనాడుశనేశ్వరుండటు లాగ్రహంబునుదాల్చినా।
యిల్లుగుల్లొనరించెగానికనేనెరుంగనెజ్యోతముఁ।
కొల్లగొందునుపుష్కరిల్లునుగూల్చిజ్యోతమునందు; మీ।
యల్లుడొకడెబోనునకడికాజ్ఞయిండిటుభూవరా॥

ఋతుపర్ణమహారాజా! మనముభయులము నిషధపురంబునక
రుగుదము.

భీమ—నలరాజావలయుధనంబునుబలంబునుగొనిపొమ్ము.

నల—మంచిదట్లనేచేయుదునుగాని, నేనునిర్జితుడనైకబురునంపుతరి
సకుటుంబసపరివారంబుగవచ్చుటికిరావేడెదను.
కాంతా! మీజననీజనకులతోడగూడరమ్ము నేనుపోయెదను.

[అనసందరునునిష్క్రమించుచున్నారు.]

గద్య॥ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావారరాకాసుధాకర; రాజబిరుదాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హరితసగోత్రపవిత్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్దార్ వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాదజనిత, కవితాధౌరేయ, బుధజనవిధేయ భుజంగరాయనామధేయ, ప్రణీతంబయిన "నలనాటకంబు"న షష్ఠాంకము.

సంపూర్ణము.

శ్రీ

శ్రీ ర స్తు.

నల నాటకము.

సప్తమాంకము.

రంగము—నిషధపురము.

[నలుడును, ఋతుపర్ణుడును, పరిచారకుడైన మాధవుడును ప్రవేశించుచున్నారు]

నలుడు—రాజా! యెన్నిదినంబులకు నానిషధపురంబుగనుగొంటిని, ఈ పురంబువిడచినదినంబునకును నేటికిని నాయవస్థయందుమాత్రము భేదములేదు,

ఉ॥ ఇక్కడసర్వసంపదలనెంతయుభ్రష్టరుకోటుపోయినా।
చక్కెరబొమ్మపాట్లుగనిచాలవెతన్‌మనమందునొందినే।
నిక్కడనుండనవ్వులనిసేగితిగానకు;నిప్పుడైననే।
దిక్కనుగాంచలేదుసుమి!దీనుడనేధరగెల్చునంతకున్॥

ఋతు—నలరాజా! యుష్మత్ప్రవేశంబుననీపురంబత్యంతశోభాయమానంబై వెలుంగుచున్నది.

చ॥ చెలగిమృదంగముల్‌సరిగచీరలగట్టుకువేశ్యకాంతలున్।
మెలగిరినీస్థలంబునను;మీపినతమ్ముడురాజ్యమేలగా॥
కలదుధనంబు!నమ్మవలెగాపురమందుననెన్నియున్న,నీ।

కలకలలేదుమున్నిటకుఁగప్పముపుష్కరుకియ్యవచ్చితిన్॥

రాజా! యీపురంబునన్ గలశోభన్ గనుఁగొనమీరిప్పట్టునజయించ గలరనియోచించితిని.

నలు—రాజా! యీయవస్థనుబట్టి నీమాటలుబూటకంబులుగ దోచుచున్నవి.

ఉ॥ పందెమువేసిగెల్చుటకుఁబ్రాణసఖా!ధరయందునీడునా।
కుందురె;యెంతకార్యమనియోచనజేసిమనంబులోననే।
నిందులఁజొచ్చినాఁడ;తుదకెందునగెల్పువహింపకుంటినే।
నిందులగెల్తునంచికనునెట్టులఁబల్కుదునాటియుండఁగా॥

ఋతు—నలరాజా! ఆరీతినియోచించుటనుచితంబు. మానవులకుఁగాక జరామృత్యుభయాదిరహితులైన దేవతలకుఁగూడస్థితులు కాలానుసారంబులై సుకృతదుష్కృతంబులనొసంగును ఆదినంబులమహాత్తులట్టివి.

క॥ మిత్రమసందియమెందుకు।
శత్రునిభయమేమిలేదుసకలోర్వినిబల్।
చిత్రముగనొడ్డిచిశుభచా।
రిత్రుడవనవెలుఁగఁగలవు రేడులలోనన్॥

నలు—ఋతుపర్ణరాజా! నీవెంతప్రోత్సాహపరుచుచున్ననూ నాడెందంబుకొందలంబునకాలవాలంబగుచున్నదిగాని యానందంబునొందకున్నది.

ఉ॥ ఇందులసౌధవీథులలయిందునిచందముసుందరంబునన్।
కుందనమందియెంతొవెలుగొందెడిభీతులు!నిన్నినేనురా।
కెందునిధానవా!నిలిపియుందునసర్వముగోలుపోయి;గన్।
గొందునెమందురీతిదగఁగొందలమొందఁగడెందమిందునన్॥

ఋతు—నలరాజా!గతించినదానినిదలచుట "గతజలసేతుబంధనము" గానఁబూర్వావస్థల స్మరణకుదెచ్చుకొనిదుఃఖావేశులుగాక ధైర్యంబు వహించిజూదంబాడఁబ్రయత్నించవలయును.

నలు—ఋతుపర్ణరాజా! ధైర్యంబువహించుమనిబల్కుచుంటివి, గోలపాలుగానే బేలననుకొంటిరా? అవస్థాచాంచల్యంబును నేదలంచితిని గాని వేరుగాదు. మాధవా! మాపినతమ్ముఁడగుపుష్కరునికడకుజని నా వాక్యంబులుగనిట్లుబలుకుము.

ఉ॥ తమ్ముఁడ! రాజ్యమున్విడచి దారయు నేనును కాననంబునన్ ।
సుమ్మి వసించి దుఃఖములఁ జొక్కి నినుం గననోడినాఁడ నీ ।
విమ్మెయి నాగ్రహించక నుయిక్కడకుం జనుదెంచియున్నఁగన్ ॥
వమ్ముల విందు సేయుమిటు దప్పులు లోఁదలపోయక త్తరిన్ ॥

ఋతు—నలరాజా! యుక్తంబుగ నాలోచించితివి.

మాధ—చిత్తమట్లనే జెప్పెదను.

ఋతు—మాధవా! నలమహారాజుగారు వాక్రుచ్చిన వాక్యంబుల మరచి పోలేదుగదా?

మాధ—దేవా! యించుకయినను మరపులేదు. నేపోయెదను.

[అనిపోవుచున్నాఁడు]

నలు—రాజా! పుష్కరుండీవాక్యంబున రాకున్నఁ జూదంబాడక యేయాతని యిల్లుకొల్లగొందము. నిరపరాధులమగు మనమిట్టులఁ జూడఁ బ్రార్థించుచుండ రాకుండునా! మనము విదర్భాపురంబునుండి దీసుకువచ్చిన బలంబంతయు సిద్ధంబుగనుండ యాజ్ఞాపింపుఁడు, సామ, భేద, దాన, దండంబు, లను చతురోపాయంబుల చేతను వాని సంగతి గన్గొందము.

ఋతు—నలరాజా! యాతండెంతయు రానేరడని యోచించెదను తొల్లి దమయంతీస్వయంవరంబున మీరు "తమ్ముఁడా! పుష్కరా!" యనిదరి జేరనాతం డాడిన దుర్భాషలన్నియు మీయందుగల ప్రేమను దెల్పినవి.

నలు—రాజా! అట్లనకుడు; నేదీనుండనై వెతనొందుటఁ జూచుటకయినను యరుదెంచును గాని తానడు.

[పుష్కరుఁడును మాధవుఁడును మార్గంబున]

పుష్క—మాధవా? అతిదీనుండయినన్నుఁ జూడఁగోరిన మానసుండు సేమంబేగద.

మాధ—ఋతుపర్ణునితోఁగూడ నలరాజు వెలుంగుచున్నవాఁడు.

పుష్క—మాధవా? నీవెట్టిగాని పాపమాతని జన్మకు వెలుగకుండిది.

మాధ—రాజా! అట్లని యెదరేమి? అట్టి సత్వగుణసంపన్నుండును సౌందర్యవిజితమారుండగు రాకుమారుండెందైననూ గలఁడా?

పుష్క—ఆ! యేదిలేకపోయినను గొంచెము ఘేషవృడాబు గలఁడు? దమయంతీకాంత తనసతియని మనంబున గర్వంబు గలదు, ఈ రెంటికిని లోపంబు లేదు.

మాధ—రాజా! ఆయనయందుమీరుక్రోధంబువహించెదరేమి?

పుష్క—మాధవా! క్రోధంబులేదుగాని యింద్రాది దేవతలచే వెలుగొందుచున్న నాసభామందిరంబునమ్మందర నెడబాసి యాదమయంతీ కాంతయాటెనివరించుచుండ నాహృదయంబునంగలసంతాపం బా దైవంబెరుంగవలయుగాని యొరులెరుంగుదురా? నాకత్యంతవిరోధి యగునీనలరాజునువిడచి నేహీనునివరించినసంతసింతును.

మాధ—రాజా! ఆదమయంతీకాంత కాయనయందు మోహముగల్గివ రించెను, దీనికీవగపేల? ముఖంబులుజూడనామెకానందంబు గలుగ లేమగాబోలును.

పుష్క—ఆదమయంతీకాంత తెలివినదుగనా, సామ్రాజ్యవిహీనుండై పతిగాననంబునజేరుసమయంబున నీకడనుండుననియించుక వచించి ననేదాసుండనై మెలంగనా?

మాధ—అయ్యయ్యో! యెట్టిదుర్మార్గపువాక్యంబులబల్కుచుంటిరి? భూ! మణియనదగునారీమణిపాతివ్రత్యంబాభగవంతుండెరుంగును పలు పలుకులేల? ఇదేనలరాజుబసదిగినమందిరంబు అదెఋతుపర్ణరాజు నునలమహారాజునుగూర్చుండియుండిరి.

నలు—(లేచి) ఓహోహో! మాపినతమ్ముడే! యెంతకాలంబునకుగన్నులగరువుదీరగంటిని? తమ్ముడా! యీయాసనంబునగూర్చుండుము.

[అనికన్నులనీరుపెట్టుకొనుచున్నాడు]

పుష్క—[కూర్చుండి] అన్నా! నలరాజా చింతిల్లకుము.

ఋతు—నలరాజా! విచారంబుగట్టిపెట్టుము.

పుష్కరమహారాజా! "చల్లకువచ్చి ముంతదాచనేల" మీయన్నగారైన నలుండుజూదంబుగాని రణంబుగాని సలుపవలెనని యిట కరుదెంచెను.

పుష్క—ఈవాక్యంబులునిశ్చయంబులేగదా?

నలు—జ్యూతంబునురణంబును రాజులకుసహజంబేగదా! అందుచేతనే మునుపోడితిని-

పుష్క—గీ॥ మూర్ఖయిధియేమిదుర్బుద్ధిమున్నునిట్టి!
కల్లలాడంగనిన్నునేగాంచలేదు।
నిన్నుగనవలెరమ్మనినన్నుబిలువ।

సంపవచ్చితోనిక్లైనగొంపవిడువ॥

నలు—[కన్నులెఱ్ఱజేసి]దుర్మార్గుడా!అనృతంబాడితివిరా! నిరపరాధిన గునాయడగనికరం బించుకయునునుగనక నా సామ్రాజ్యంబుగోలు పోజేసినావుండ(పాదేశమాత్రమైన నిల్లికనేగొల్లుననేడ్చుచు యాలితోగూడగాననంబుకుబోజేసినీవుమమ్ముజూచినవ్వినదెరుంగనురా

శా॥ ఏరాపుష్కరకండకావరము నీకేరీతిగాగల్గెరా!।
చోరా!నిన్ననణంతునొక్కఘడియక్జ్యూతంబునందుక్ప్రభన్
కారా!సిద్ధముపోరుజేయుటకు, నేఖండించెదక్మద్గదన్।
ఓరోరీ!పలుపల్కులేలనివుడేమూరమ్యైస్వాధీనముక్॥

పుష్క—నలుడా!

ఉ॥ ఏమిర! యీబడాయలికనేలవచింతువుచాలుచాలురా।
నీమదిరాక్షిబందెమునసిల్పిననాడుదు నీక్షణంబునక్।
భామను నొడ్డకున్ననికపందెము వేయను; వేడపోవుచక్;।
నీమహిమిందుగన్పడును; నేనికవెట్టినెనీకునోడగక్॥

నలు—పుష్కరా!

మత్తకోకిల॥ జూదమాడగనేననంగనుచోద్యమావినువారికిక్।
లేదునీతెలివల్లనాదుర, లేదురా! కలిమాయరా।
నీదుకోరికకొప్పియిప్పుడు నేనునొడ్డుదునింతినిక్।
ఏదిరామునుపాడుపాచిక;యింకనిల్వగలేనురా॥

పుష్క—ఆహాహా!యేమియీబడాయి.

మత్తకోకిల॥ శూరతక్విడనాడిపోవగచోరులెవ్వరులేరురా;।
ఓరిపందెమువేసిక్షణముననొడ్డెదక్ నణిగుండరా;।
కోరితిక్;దమయంతినిత్తరి గోరికెంతయుదీరురా;।
యీరుజొత్తువులేర;నిన్నిక నొడ్డినేవెలుగొందగక్॥

అంతతొందరపడక నీపాచికలదెప్పింపుము.

నలు—మాధవా! మనపాచికలదెమ్ము.

మాధ—చిత్తమట్లనేచేయుదును [అనిపాచికలదెచ్చుచున్నాడు].

నలు—పుష్కరా!ఇంకపందెమువేయుము.

పుష్క—ఈపందెము నేగెల్చిన నీదమయంతికాంతను నాకొసంగవలెసుమీ.

నలు—మంచిదట్లనే గానినీవోడిన సర్వరాజ్యంబునాదినుమీ.

పుష్క—[చిరునవ్వునవ్వి]నీకు గెలుపన్నశబ్దంబుగలుగునెడ నారాజ్యంబంతయునీదే [అనిపందెము వేయుచున్నారు].

పుష్క—[ఓడిపోవుచున్నాడు-]

నలు—పుష్కరుడా!

ఉ॥ అంగననొడ్డబందెమున, నాడుదులేనిచో నాడనంచు, నా।
సంగతిగాంచలేక, వినజాలనిభాషలు బల్కినావు, లే।
మింగనినావటంబునిను నెంతయుబాధయొనర్పలేనుగా।
పొంగితివారదుర్మతిని బొమ్మికనీగతినూరుబాయుచున్॥

పుష్క—నలరాజా! నేనునీయెడవా క్రుచ్చినయసంబద్ధప్రలాపనల క్షమింపుము నేపోయెదను.

నలు—నీవునావిషయమైబల్కినవాక్యంబులేమియు లేవుగాని కాలవశంబువాక్రుచ్చెను మంచిదిబొమ్ము-

[అనపుష్కరుడుబోవుచున్నాడు],

నలు—ఋతుపర్ణరాజా! నేడుగదాసుదినము

ఋతు—దేవరవారుజయించగలరనిము న్నెవచించియుంటిని,

నలు—మాధవా! నావాక్యంబులుగనాతుమామారుంకైన "నింద్రశేను"నితో నిట్లుబల్కుము.

క॥ తనయుడనీరాజ్యంబును
జనకుడ నైనందుకేనుసంపాదింపన్
గనుగొనరమ్మి! చెల్లెల
గొనుచునునీతల్లితోడ గూరిమిమీరన్॥

అదిగాక మామామగారితో గూడనిట్లనుము.

గీ॥ మామ! మీయొక్కదయచేత భూమిగెలచి
నాడ! నేమంబుగలదిక నాకునిచట
సిద్ధమైమీరుపట్టాభిషేకమిపుడు
జూడరారయ్య నాయొక్క సుదతితోడ॥

మాధ—చిత్తమట్లనే చేయుదును [అనిపోవుచున్నాడు],

నలు—నేనమభవించెడి రాజ్యంబునకు పుష్కరుండెన్ని యాపత్తులదెచ్చిపెట్టెనో జూడుము.

ఋతు—రాజా! వినుము.

గీ॥ [illegible]
ఖండకీరణుండునోక పేరజాలవెలుగు
గానిబులుతంపును భేదింపగలడె. కెబ్రుదు
అట్టులనే,నీదుభువిగొననపనిదవ్వ కె॥

[భీమరాజును,దమయంతియును, ఇంద్రసేనుడును, ఇంద్రసేన యును, మాధవుడును ప్రవేశించుచున్నారు].

మాధ—దేవా! మీయాజ్ఞానుసారంబుగా భీమసేనాదులను దెచ్చితిని,

నలు—ఓహో హో! మామగారే! మామా యిటు గూర్చుండుము. ప్రాణసఖీ! మార్గాయాసంబున నత్యంతంబు బడలికఁ గొనివచ్చితివి, యీయాసనంబునం గూర్చుండుము. [అని వేలితో బూపుచున్నాడు].

ఇంద్రసేనా! వంశోద్ధారకా! యిటు రమ్ము!.

శా॥ సందేహించుచు నూరకుండెదవు నీసామ్రాజ్యము నీదౌతిమి।
ముందే తాతకు వందనంబిడుము నీవు ద్రోహుల్వహస్తంబులన్।
ఇందుకాగొండువుసద్వరంబులను వేసింపొందగా పుత్రకా।
పొందంబూదుయఖండఖ్యాతినికనీవేలొప్పందు రాజ్యంబునన్॥

[అని చేరదీసి కౌగలించుకొనుచున్నాడు].

చ॥ తరుణియరణ్యమందునినుతద్దయుబాసితినెంతొ క్రూరతన్।
పరమదయావిహీనుడను,పాపుడ,మూర్ఖుడ,క్రూరకర్ముడన్।
అరయగనీకు బెట్టినవి,యాపదలే పొలుపొంద పెండ్లినై,
తరుణీ! దయార్ద్రభావమును దాల్చి తమింపుముపాటినన్నిటిన్॥

దమ—దేవరవారల్లనతియ్యబోకుడు దేవరవారు నాయెడ సదయహృదయులుగాని వేరు గాదు.

నలు—సభికులారా! నారాజ్యంబు నాకుదిరిగియొసఁగినందుకు నాయా శ్రయుని నేనొకసారి ప్రశంసింతును.

పంచచామరము॥ దయాస్వరూప బాలసద్ద దాధరా మనుల్ నధా।
[illegible]
[illegible]
[illegible]

[illegible]

మాలిని॥ కోరికకోరికలన్నియుదీరుచుగొప్పగ నేధరనుండవలెన్
బోరభయంబిటులేకను దేశములెల్లగా వెతదీరవలెన్
మేరకుమీరినసంపదనొందుచు మేదినిఘాప్రజలుండవలెన్
ధారుణినీమనమండటు రాజ్యమునంతయు నేలుచు వెల్గవలెన్॥

భీము—నలరాజా!నీవాక్యంబులన్నియు సఫలంబులగుగాక-

నలు—ఋతుపర్ణరాజా! వినుము.

మాలిని॥ నీవరనామములోకములోపలనిల్చి వెలుంగుచునుండవలెన్
భావినినేదయగొంచును లోకులభ్రాతలగాదలపోయవలెన్
భూవలయంబుననన్నుస్మరించగబోవలెగాకలిదోషములున్
పావరపుత్రుడు భూతలమేలగనల్గడలున్ సుఖియించవలెన్॥

ఋతు—దేవరవారిమనోభీష్టం బెన్నండును జరుగవలెను.

[అనవందరునిష్క్రమించుచున్నారు,]

గద్య॥ఇది శ్రీమన్మంత్రిప్రగడవంశపయఃపారావారరాకాసుధాకర; రాజబిరుదాంకిత, భుజంగరాయామాత్యపౌత్ర, హరితసగోత్రపవిత్ర, దుర్గామల్లికార్జునప్రసాదరావు, బహద్దర్, జమీన్ దార్ వరపుత్ర, శ్రీమార్కండేయవరప్రసాదజనిత, కవితాధౌరేయ, బుధజనవిధేయ భుజంగరాయనామధేయ, ప్రణీతంబయిన "నలనాటకంబు"న సప్తమాంకము.

సంపూర్ణము.

శ్రీ.